

హార్ముజ్ రక్షణపై చైనా మెలిక 2లో

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

| ఏపీ & తెలంగాణ | మంగళవారం | 17 మార్చి 2026 | సంపుటి : 17 | సంచిక : 189 | పేజీలు : 12 | వెల : 5/- |
|---|---|---|---|---|---|---|

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రికలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను.

వివరాలకు

96765 49223

నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

# 31 వరకు అసెంబ్లీ

ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు

- 20న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న ఆర్థిక మంత్రి భట్టి
- బిఏసి సమావేశంలో అసెంబ్లీ సెషన్స్‌పై నిర్ణయం



**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు.మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం ఉదయం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను మంగళవారం వాయిదా వేశారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించారు. మార్చి 17, 18న గవర్నర్ ప్రసంగంపై

మిగతా 2వ పేజీలో...



ప్రతి పౌరుడికి

## అభివృద్ధిలో భాగస్వామ్యం

- ఆ మేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన
- 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి
- గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5.72 లక్షల కోట్ల పెట్టుబడులు
- అసెంబ్లీ సమావేశాల తొలి రోజు గవర్నర్ శుక్లా ప్రసంగం

2లో

గవర్నర్ ప్రసంగం.. సర్కార్

# సొల్లు పురాణం

- కొత్త గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించిన కాంగ్రెస్
- ఆరు గ్యారెంటీల ప్రస్తావన లేకుండా చేశారు
- మహిళలకు ఇస్తామన్న 2500 హామీ ఏమైంది
- గవర్నర్ ప్రసంగంపై బిఆర్ఎస్ నేతల విమర్శలు



**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో తొలిరోజు నూతన గవర్నర్ ప్రసంగంలో అబద్దాలు పలికించారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం మొత్తం డొల్ల అని, చిత్తు కాగితంతో సమానమని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన గవర్నర్‌తో ఈ ప్రభుత్వం పచ్చి అబద్దాలు చెప్పించింది. కాంగ్రెస్ ఇచ్చిన స్కీంల గురించి గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని,ఉన్నదల్లా కాంగ్రెస్ స్కాముల గురించే ఉందని అన్నారు. గవర్నర్ ప్రసంగంతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని, 6 గ్యారంటీలు, 420 హామీల పై గవర్నర్ ప్రసంగంలో లేదని పేర్కొన్నారు.మహిళలకు ఇస్తామని చెప్పిన రూ. 2,500 గురించి ప్రస్తావనే తేలేదని ,రెండేళ్ల నుంచి మహిళలను మోసం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు వృద్ధులు, వితంతువులు, వికలాంగుల గురించి ప్రస్తావనే తేలేదని పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన రైతు బంధు కూడా సక్కగా రావడం లేదని రైతులు

మిగతా 2వ పేజీలో...




## ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

గన్‌పార్క్ వద్ద అమరులకు కెటిఆర్ తదితరుల నివాళి

**హైదరాబాద్, నీలగిరివార్త :**

ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఠంచనుగా పడేదని గుర్తుచేశారు. అదే కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండిపోతున్నా రైతుబంధు దిక్కులేదని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్

మిగతా 2వ పేజీలో...



## కవి నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అవార్డు

- కరోనా కష్టాలపై రాసిన అనిమేషకు అవార్డు ప్రకటన
- సిధారెడ్డికి అవార్డుపై సాహితీవేత్తలు, కెసిఆర్, కెటిఆర్ హర్షం

2లో

# అసెంబ్లీకి హాజరు కావాల్సిందే

- అన్ని సమస్యలపై అవగాహనతో సిద్ధం కావాలి
- ప్రతిపక్షాల ప్రశ్నలకు జవాబులతో రెడీగా ఉండాలి
- సీఎల్పీ సమావేశానికి కొందురు డుమ్మాపై సీరియస్
- సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, నీలగిరివార్త :**

శాసనసభ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని, వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం ఇచ్చేందుకు పూర్తి

మిగతా 2వ పేజీలో...



## హామీలపై స్పష్టత ఏదీ

- ఉద్యోగుల బకాయిలపై ప్రస్తావన లేదే
- గవర్నర్ ప్రసంగంపై బిజెపి పెదవి విరుపు

2లో



## సమావేశాల నిర్వహణపై హరీష్ అసంతృప్తి

- కేవలం వారం రోజుల్లోనే ముగిస్తే కుదరదు
- షెడ్యూల్ రోజుల్లో 3 పండుగలు, రెండు ఆదివారాలు

2లో



ప్రత్యూష మృతికేసులో

## కీలక పరిణామం

- నాంపల్లి కోర్టులో సిద్దార్థరెడ్డి లొంగుబాటు

2లో



## నార్సింగ్‌లో దారుణం

- ఆరేళ్ల బాలికపై అత్యాచారం..హత్య

2లో

పొట్టి శ్రీరాములు

# విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

- స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం
- అహింసా మార్గంలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి
- 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం
- అమరావతిలో ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు



**అమరావతి, నీలగిరివార్త :**

అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఒక చరిత్ర అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం చేశామని చెప్పారు.అహింసా మార్గంలో ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని సాధిం చారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాముల త్యాగం ఈ తరం వాళ్లు తెలుసుకో వాలన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో అమరజీవి పొట్టి శ్రీరాముల 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తుళ్లూరు సమీపంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పొట్టి శ్రీరాములు అందరివాడని భావించి.. ప్రతి ఒక్కరూ ఈ విగ్రహావిష్కరణ కోసం కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు

మిగతా 2వ పేజీలో...

క్యూర్ పరిధిలో మొదటి

# విడత ఇందిరమ్మ ఇళ్లు

- అర్హులకే ఇళ్లు, అక్రమార్కులకు చెక్
- డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉండని లబ్ధిదారులకు నోటీసులు
- ఏప్రిల్ 30వరకు గడువు
- అనర్హుల స్థానంలో అర్హులకు ఛాన్స్
- క్యూర్ పరిధిలో హౌసింగ్‌పై మంత్రి పొంగులేటి సమీక్ష



**హైదరాబాద్, నీలగిరివార్త :**

హైదరాబాద్,రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో నివసించే పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా స్థలాలను గుర్తించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని దీనికి తగ్గట్టుగా అధికారులు పనిచేయాలని

మిగతా 2వ పేజీలో...

# బీజేపీ అభ్యర్థులు ఖరారు

- బెంగాల్, కేరళలో బీజేపీ తొలి జాబితా విడుదల
- మమతపై పోటీకి సువేందు పేరు ప్రకటించిన అధిష్టానం




**కోల్‌కతా, నీలగిరివార్త :**

పశ్చిమ బెంగాల్, కేరళ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగిన మరుసటి రోజే భాజపా తన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్థానమైన భవానీపూర్ నుంచి రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారిని బరిలోకి దింపింది. నందిగ్రామ్ నుంచి కూడా ఆయనే పోటీ చేయనున్నారు. కోల్‌కతా నడిబొడ్డున ఉన్న భవానీపూర్ నియోజకవర్గం 2011 నుంచి తృణమూల్ కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. మరోవైపు, కేరళ అసెంబ్లీ ఎన్నికలకు కూడా భాజపా 47మంది అభ్యర్థులతో తొలి జాబితా

మిగతా 2వ పేజీలో...



## కటక్ ఆస్పత్రిలో దారుణం

- ఐసియులో చెలరేగిన మంటలు
- పదిమంది రోగులు దుర్మరణం
- రోగులను తరలించే క్రమంలో 11 మంది ఆస్పత్రి సిబ్బందికి గాయాలు

2లో




## నేడు రాష్ట్రవ్యాప్తంగా ఫార్మర్ కిట్స్ పంపిణీ


- పారంభించనున్న మంత్రి తుమ్మల
- 61,125 మంది రైతులకు లబ్ధి
- జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా కార్యక్రమం
- కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం

2లో

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
మంగళవారం
17.03.2026

# మట్టి రహదారి దెబ్బతినడంతో రైతులకు ఇబ్బందులు డాంబర్ రోడ్డుకు డిమాండ్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**



ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన పంబలవాడ నుండి ఎల్కతుర్తి వెళ్లే మట్టి రహదారి దాదాపు 10 సంవత్సరాల క్రితం నిర్మించబడింది ఈ రహదారి మూడు గ్రామాల ప్రజలు మరియు రైతులకు ప్రధాన రవాణా మార్గంగా ఉపయోగపడుతోంది గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల కారణంగా ఈ రహదారి పూర్తిగా దెబ్బతింది రోడ్డుపై



పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రస్తుతం కనీసం కాలినడకన కూడా వెళ్లడం కష్టంగా మారింది దీంతో రైతులు తమ పంట పొలాలకు వెళ్లలేకపోవడం వల్ల పంటలు దెబ్బతిని తీవ్ర నష్టాన్ని చవిచూశారని స్థానికులు తెలిపారు ఈ నేపథ్యంలో రహదారిని తక్షణమే మరమ్మత్తు చేయడంతో పాటు డాంబర్ రోడ్డుగా నిర్మించి కొత్తగా పునరుద్ధరించాలని కోరుతూ హైదరాబాద్ గ్రీవెన్స్‌లో దరఖాస్తు సమర్పించినట్లు గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో రేణిగుంట్ల సాంబయ్య బండారి బాబు అంబాల బుచ్చయ్య వాటిక మురళి దాట్ల వెంకటస్వామి నల్లాల పాపిరెడ్డి మేకల బాబు ఈసంపల్లి స్వామి మేకల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారం కోసం బి జె పి పార్టీ అద్వర్యంలో కూకట్ పల్లి ఎం ఆర్ వో ఆఫీసు వద్ద ధర్నా

**కూకట్ పల్లి నీలగిరి వార్త..**

రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నిరసనగా సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి ఎం.ఆర్.ఓ కార్యాలయం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నో హామీలు ఇచ్చినా ఇప్పటివరకు వాటిలో ఏ ఒక్కదానిని సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రజల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా మిగిలి ఉన్న 999 రోజులు ప్రజలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చకుండా కాలక్షేపం చేస్తోందని, ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే భవిష్యత్తులో మరింత తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల పక్షాన బీజేపీ తలపెట్టిన ఈ పోరాటంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యాంజల పద్మయ్య, కెపిహెచ్బి కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు కంటెస్టెడ్ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఇఫ్తార్ విందు

**తాండూరు, మార్చి 17 నీలగిరి వార్త :**

పవిత్ర రంజాన్ మాసం సంధర్భంగా ముస్లిం సోదరులకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఇఫ్తార్ విందు ఇచ్చారు. సోమవారం పట్టణంలోని క్లాసిక్ గార్డెన్స్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు మనోహర్ రెడ్డి ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనదని, పవిత్ర ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాస దీక్ష ఆచరించడం ద్వారా పేదవాడి ఆకలి బాధ ఎలా ఉంటుందో ప్రతి ఒక్కరికీ తెలుస్తుందన్నారు. మనకున్న దానిలో కొంత పేదలకు దానం చేయడం ద్వారా అల్లాహ్ ఆశీస్సులు లభిస్తాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాల వల్ల కనీస అవసరాల వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యుద్ధాలు ఆగిపోయి ప్రపంచవ్యాప్తంగా శాంతి సమాధానాలు విలసిల్లాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ పవిత్ర రంజాన్ మాసంలో అల్లాహ్ ను ప్రార్థించుదాం అన్నారు. ఈ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలి

## - బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

## - అభివృద్ధి పనులలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి.

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

జీహెచ్ఎంసీ పునర్విభజన అనంతరం ఏర్పడిన సర్కిళ్లు, వార్డుల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఈరోజు పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని వివిధ సర్కిళ్లకు చెందిన ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కెపి.వివేకానంద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ పునర్విభజన తర్వాత ఏర్పడిన నూతన వార్డుల్లో ప్రజల అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, స్థానిక ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని వార్డులలో సమగ్ర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలను అందించాలన్నారు.


మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, స్మశాన వాటికలు, పార్కులు, నాలాలు, వీధిదీపాలు తదితర సదుపాయాలను సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే వివిధ కాలనీలు, బస్తీలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను గుర్తించి ప్రణాళిక బద్ధంగా వ్యయప్రణాళికలు రూపొందించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వాటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్.ఈ. శ్రీకాంతి, ఈఈ భద్రు, డీఈలు పాపమ్మ, అనురాగ్, విరాట్ రాజ్‌కుమార్, వసంత, బాలమురళీ, ఏఈలు సురేందర్ నాయక్, కళ్యాణ్, ప్రవీణ్ కుమార్, రవీందర్, కీర్తిరెడ్డి, సాయి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# వేప చెట్లకు మళ్లీ వ్యాధి..? ఉగాది సమయానికి వేప పువ్వుల కొరతపై ప్రజల్లో ఆందోళన

## - చెట్టు కొమ్మలు ఆకులు ఎండిపోవడంతో ప్రజల్లో ఆందోళన





**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

తెలుగు ప్రజల సంప్రదాయాల్లో వేప చెట్టుకు ప్రత్యేక స్థానం ఉంది ముఖ్యంగా ఉగాది పండుగ సందర్భంగా వేప పువ్వులు వేప ఆకులు సంప్రదాయంగా ఉపయోగిస్తారు అయితే ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో వేప చెట్లు ఉన్నప్పటికీ వాటి ఆకులు ఒక్కసారిగా ఎండిపోవడం కొమ్మలు మాడిపోవడం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి దీంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం కరోనా సమయంలో కూడా ఇదే విధమైన పరిస్థితి కనిపించిందని గుర్తు చేస్తున్నారు అప్పట్లో కూడా వేప చెట్ల ఆకులు ఎండిపోవడం చెట్లు బలహీనపడడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని వారు చెబుతున్నారు ఇప్పుడు మళ్లీ అదే పరిస్థితి కనిపించడం ప్రజల్లో సందేహాలు ఆందోళనలను రేకెత్తిస్తోంది గ్రామాలు పట్టణాల్లో చాలా వేప చెట్లు ప్రస్తుతం ఆకులు కోల్పోయి ఎండిపోయినట్లుగా కనిపిస్తున్నాయి కొన్నిచోట్ల చెట్లపై ఆకులు పూర్తిగా మాడిపోవడం వల్ల పువ్వులు కూడా కనిపించడం లేదు ఉగాది పండుగ సమీపిస్తున్న సమయంలో ఈ పరిస్థితి ఏర్పడటం వల్ల వేప పువ్వులు వేప ఆకులు దొరకడం కష్టమవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది వాతావరణ మార్పులు అధిక ఉష్ణోగ్రతలు పురుగుల ప్రభావం లేదా చెట్లకు సోకే వ్యాధుల కారణంగా ఇలా జరుగుతుండవచ్చని కొందరు భావిస్తున్నారు అయితే అసలు కారణం ఏమిటన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది ఈ పరిస్థితిపై సంబంధిత అధికారులు అటవీ శాఖ మరియు వ్యవసాయ శాఖ నిపుణులు దృష్టి సారించి పరిశీలనలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు వేప చెట్లు పర్యావరణానికి మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యానికి సంప్రదాయాలకు కూడా ఎంతో ముఖ్యమని వారు పేర్కొంటున్నారు రాబోయే రోజుల్లో వేప చెట్లను సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు కొత్తగా వేప మొక్కలను నాటే కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు సూచిస్తున్నారు పండుగల సంప్రదాయాలు కొనసాగాలంటే ప్రకృతి సంపదను కాపాడటం అత్యవసరం అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు స్ఫూర్తిదాయకం- వాసవి క్లబ్ షాద్‌నగర్

**షాద్‌నగర్, మార్చి 16:**

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతిని పురస్కరించుకుని, వాసవి క్లబ్ షాద్‌నగర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:**


ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గుంత సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సోమ శ్రీనివాస్, కోశాధికారి గజవాడ యశ్వంత్ రాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు: రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధి పాండురంగయ్య దొంతు. ఫరూఖ్‌నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ. ముఖ్య నాయకులు: పోల శశిధర్, కల్వ మాణిక్యం, గుడిపల్లి వెంకటరమణ, పెద్ది రామ్మోహన్.

**సామాజిక కార్యకర్తలు:**

నీల రవీందర్, బండారు ఆనంద్ మరియు క్లబ్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**అమరజీవి త్యాగం అజరామరం:**

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు గారు కేవలం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదని, ఆయన నిస్వార్థం మరియు పట్టుదల ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.





"గాంధేయ మార్గంలో నడుస్తూ, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించిన గొప్ప మహనీయుడు పొట్టి శ్రీరాములు గారు. ఆయన త్యాగం వల్లే భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పునాది పడింది. "ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవలో వాసవి క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని క్లబ్ ప్రతినిధులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# మాదాపూర్ ఆదిత్య నగర్ ముస్లింలకి రంజాన్ తోఫా పంపిణీ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీలో గల మసీదు వద్ద జరిగిన బట్టల పంపిణీ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్ , నార్నె శ్రీనివాసరావు ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు బట్టలను పంపిణి చేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరిమణులకు పండుగను ధనిక ,పేద బేధం లేకుండా సుఖసంతోషాలతో జరుపుకునేందుకు వీలుగా ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది అని, వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియాలనే ఉద్దేశ్యంతో బట్టల పంపిణీ చేపట్టడం జరిగినది అని , ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూస్తున్నారు అని, రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని , ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని ,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగ




లకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని ఆ అల్లా కరుణకటాక్షాలు పొందేందుకు అల్లా కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్ధనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్ధనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రూ.5 లక్షలతో సిసి రోడ్లు

**హైదరాబాద్ నీలగిరి వార్త:**

ఘట్టుప్పల్ మండలం తెరట్పల్లి గ్రామంలో మార్కొండయ్య కాలనీలో రూ. 5 లక్షల వ్యయంతో సీ సీ రోడ్లు వేయటము జరిగింది.సోమవారం కట్టె మిషన్ దగ్గర నిర్మించే సీ సీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ సింగము వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ బొట్టు శివ, వార్డ్ మెంబెర్స్ బండారి రాములు, వరకాల ధనుంజయ,గ్రామ శాఖ అధ్యక్షులు గిరి శంకర్, ఉపాధ్యక్షులు ఓర్సు నర్సిహ్మా, సంగరి శ్రీనివాసులు, వీరమళ్ళ మల్లేష్, బండారి వెంకన్న, గుర్రం కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ కొరత తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న హాస్టల్, హోటల్ యాజమాన్యాలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



ఐటీ కంపెనీలలో పనిచేసే యువత కి హాస్టల్ లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ల కొరత తో తీవ్ర ఇబ్బందులకి గురి అవుతున్నారు. ప్రైవేట్ హోటల్ లు సైతం గ్యాస్ సిలిండర్ దెబ్బ తో విలవిల లాడుతున్నాయి. ఇప్పటికే పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 20 శాతం మాత్రమే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ అందుబాటులో ఉందని తేల్చి చెప్పడం తో హాస్టల్, హోటల్ నిర్వాహకులు కట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తూ వంటల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కట్టెల పొయ్యి అందరికీ ఆశించిన స్థాయిలో వసతులు లేకపోవడం తో కొందరు నిర్వాహకులు మూసి వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. బ్లాక్ లో కమర్షియల్ సిలిండర్ ధర బ్లాక్ మార్కెట్ లో రూ 8000 వరకు చేరిందని దానినీ అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా ఎన్.జి.ఓ కో కన్వీనర్ దేవరకొండ బాలకృష్ణ స్పష్టం చేశారు. సమస్యను అధిగమించే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం కి రాష్ట్ర ప్రభుత్వం విన్నవించి సమస్య పరిష్కారం చేసి హాస్టల్ , హోటల్ నిర్వాహకులకి ఊరట కలిగించాలని ఆయన తెలిపారు.

# చిట్టి గిద్ద గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపడతాం

- గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చేశాం
- గ్రామంలో అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు చేపట్టే విధంగా పనిచేస్తాం
- ఏవైనా అక్రమ కట్టడాలు ఉంటే వెంటనే తీసివేయండి
- చిట్టి గిద్ద సర్పంచ్ పోతురాజు శ్రీధర్ రావు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనీ ఉంది కానీ గ్రామ పెద్దల సహకారం అందడం లేదు.అందరు ఆదరిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చిట్టిగిద్ద గ్రామ సర్పంచ్ పోతురాజు శ్రీధర్ అన్నారు. నవాబుపేట్ మండల పరిధిలోని చిట్టిగిద్ద గ్రామ సర్పంచ్ నీలగిరి వార్త జిల్లా ప్రతినిధితో మాట్లాడుతూ గ్రామంలో నాలుగు పర్మిషన్ రోడ్లు పూర్తి చేస్తున్నామని అదేవిధంగా గ్రామంలో అండర్ డ్రైనేజీని పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు అదేవిధంగా గ్రామంలో 350 ఎల్ఈడి లైట్స్ ను వేయించడం జరిగిందని రెండు నెలల బాయిలకు కొత్తగా బోరు మోటర్లు బిగించడం జరిగిందని పేర్కొన్నారు అదేవిధంగా గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న మూడు లక్షల ఇరవై వేల రూపాయలను జీతాలుగా ఉద్యోగస్తులకు కార్మికులకు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు దానితోపాటు గ్రామంలో ఉన్న చేతిపంపులకు తీసివేసి 8 వంపులకు 1 హెచ్ పి. మోటార్స్ వేయడం జరిగిందని వాటర్ ట్యాంకు సప్లై ఇవ్వడం కూడా జరిగిందని పేర్కొన్నారు 99 రోజుల ప్రజాప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలో డ్రగ్స్ రైతు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని గ్రామంలో ఉన్న ట్యాంకులను క్లీనింగ్ చేసి బ్లీచింగ్ పౌడర్ వేయడం జరిగింది. 7 8 9 10 వార్డులలో పాదశుభ్రతపై ఎక్కువ శ్రద్ధ చూపడం జరిగిందని పేర్కొన్నారు కొత్త పెట్రోల్ పంప్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు పక్కన ఉన్న పదాలను తొలగించి క్లీనింగ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు చర్చి దగ్గర అదేవిధంగా ఎస్సీ కాలనీలో కొత్తగా మోటర్లు వేయించడం జరిగింది. దీనితోపాటు అంగన్వాడీ కేంద్రానికి ఎన్నో ఈజీఎస్ విధుల కింద పది లక్షల రూపాయలు అదేవిధంగా డ్వాక్రా మహిళ సంఘానికి 10 లక్షల రూపాయలు రావడం జరిగిందని పేర్కొన్నారు ఎంపీ ఫన్ కింద 20 లక్షలతో సిసి రోడ్ నిర్మాణం పనులు నిర్వహించేందుకు స్మశాన వాటిక నుండి వెంకటేశ్వర టెంపుల్ వరకు



వేయించడం జరుగుతుందని అన్నారు దానితోపాటు గ్రామ అభివృద్ధికి ఇచ్చిన మాటకు కట్టుబడి వున్నాను.గ్రామ ప్రజలు పెద్దలు,యువకులు అందరు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరినారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన గ్రామంలో అభివృద్ధి కుంటూ పడింది.అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం వలన ఇప్పుడు పారిశుద్ధ పనులు ఎక్కడికక్కడే జామై మోరిలలో దుర్వాస నిండి ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది.అక్రమ కట్టడాలవలన గ్రామాభివృద్ధి కుంటూ పడుతుంది. రోడ్డు స్థలాలను కబ్జా చేసి గ్రామంలో విశాలంగా వున్నా రోడ్లను ఇరుకుగా చేసి మోరీలు శుభ్రం చేయలేని స్థితిలో ఉందని అలాంటి వారు స్వచ్ఛందంగా అక్రమ నిర్మాణాలను తొలగించి గ్రామాభివృద్ధికి సహకరించాలని గ్రామ ప్రజలను కోరినారు. లేదంటే గ్రామ పంచాయతీ నుండి నోటీస్ ఇప్పించి జేసిబి పెట్టి అక్రమ కట్టడాలను కూల్చేస్తానని అందుకు గ్రామ ప్రజలు, పెద్దలు సహకరించాలని కోరినారు.ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో సీసీటివిలు,రోడ్లు,మహిళా డ్వాక్రా భవనాలు వంటి కార్యక్రమాలు మా నూతన పాలకవర్గం ప్రోత్సాహంతో గ్రామ అభివృద్ధి త్వరలో పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో . ఉప సర్పంచ్ అనసూయ వార్డు మెంబర్లు పోతురాజు త్యాగరాజ్ తల్లారి మహేందర్ చాకలి గోపాల్ పోతురాజు మహేందర్ ఎండి నవీన్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి సీనియర్ నాయకులు అర్జున్ గౌడ్ ఎస్ నరసింహులు వెంకటరెడ్డి పద్మారావు ఎస్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నెరడమెట్ అంబేద్కర్ భవన్‌లో లెదర్ హ్యాండిక్రాఫ్ట్ నైపుణ్య శిక్షణ కార్యక్రమం

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన కమ్యూనిటీ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో లెదర్ ఆధారిత హ్యాండిక్రాఫ్ట్ ఉత్పత్తుల తయారీపై నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం నెరడమెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో జరుగుతోంది.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఈ. షిరిన్ హిమా బిందు, అసిస్టెంట్ ప్రొఫెసర్ సమన్వయంతో నిర్వహిస్తున్నారు. శిక్షణలో పాల్గొన్న వారికి లెదర్ క్రాఫ్ట్ ఉత్పత్తుల తయారీపై ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నారు. ముఖ్యంగా లెదర్ బ్యాగులు, పర్సులు, కీచెయిన్‌లు, లాంప్ షేడ్స్ వంటి హ్యాండిక్రాఫ్ట్ ఉత్పత్తులను తయారు చేసే విధానాన్ని వివరంగా తెలియజేస్తున్నారు.అలాగే ఈ ఉత్పత్తులను మార్కెట్‌లో విక్రయించే అవకాశాలు, ఆన్‌లైన్ విక్రయాల విధానాలపై కూడా అవగాహన కల్పిస్తున్నారు. ఈ శిక్షణ ద్వారా యువత మరియు మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకొని ఆర్థికంగా ఎదగవచ్చని నిర్వాహకులు తెలిపారు.




# చలి వేంద్రాన్ని ప్రారంభించిన బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్



**నీలగిరి వార్త మార్చ్ 17 పటాన్ చెరు**

దుర్గానగర్ కాలనీలో నిర్వహించిన చలి వేంద్రాన్ని ప్రారంభించిన బీఆర్ఎస్ నాయకులు



ఐలాపూర్ మాణిక్ యాదవ్.పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ దుర్గానగర్ కాలనీలో స్థానిక వాసులు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ప్రారంభించారు.వేసవి కాలంలో రోజురోజుకు పెరుగుతున్న ఎండలు, అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలకు చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు దాహం తీరేలా చల్లని తాగునీరు అందించడం గొప్ప సేవ అని తెలిపారు.ఈ సందర్భంగా ఐలాపూర్ మాణిక్ యాదవ్ గారు మాట్లాడుతూ సమాజంలో సేవా భావంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ప్రశంసనీయమని తెలిపారు.ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించేందుకు ముందుకు వచ్చిన దుర్గానగర్ కాలనీ వాసులను ప్రత్యేకంగా అభినందించారు.అలాగే అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధి కోసం మరియు ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, స్థానిక నాయకులు, యువకులు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సోఫాల తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం

- భారీగా నష్టం సంభవించినట్లు అనుమానం

**హైదరాబాద్,మార్చి16 నీలగిరి వార్త**

హైదరాబాద్ నగరంలోని ఫలక్‌నుమా ప్రాంతంలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో భారీ నష్టం జరిగింది. ఈ అగ్నిప్రమాదంలో దుకాణాల్లో ఉన్న ఫర్నిచర్ వస్తువులు, సోఫాలు, ఇతర సామగ్రి దగ్ధమయ్యాయని నిర్వాహకులు చెబుతున్నారు. అయితే ఈ ఘటనలో ఎవరైనా గాయపడ్డారా అనే విషయంపై పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది. ఫలక్‌నుమా ఫరూఖ్‌నగర్‌లోని బస్‌డిపో సమీపంలో ఉన్న సోఫాల తయారీ దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం నెలకొంది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటన్గే ÷ర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సోఫాల తయారీ షాపులో మొదలైన మంటలు వేగంగా వ్యాపించాయి. అక్కడ ఎక్కువగా ఫోమ్, చెక్క సామగ్రి, ఫర్నిచర్ వస్తువులు ఉండటంతో మంటలు వేగంగా విస్తరించాయి. సోఫాల తయారీ దుకాణంలో ప్రారంభమైన మంటలు పక్కనే ఉన్న ఫర్నిచర్ షాపు, ఇతర చిన్న దుకాణాలకు కూడా వ్యాపించాయి. దీంతో అక్కడి వ్యాపారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. కొన్ని దుకాణాల నుంచి వస్తువులను బయటకు తీసి నష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న వెంటన్గే ÷ర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం ప్రారంభించారు. అగ్నిమాపక సిబ్బందితో పాటు స్థానికులు కూడా మంటలను ఆర్పేందుకు సహకరించారు. మంటలను నియంత్రించేందుకు ÷ర్ సిబ్బంది ప్రయత్నించారు. ఫోమ్, చెక్క వంటి పదార్థాలు ఎక్కువగా ఉండటం వల్ల మంటలు పూర్తిగా అదుపులోకి అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేస్తి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హయత్ నగర్ మండలాధ్యక్షురాలు వరలక్ష్మి

**ఎల్బీనగర్, నీలగిరి వార్త :**

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హయత్ నగర్ మండలాధ్యక్షురాలు వరలక్ష్మి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హయత్ నగర్ మండల మహిళా కమిటీ అధ్యక్షురాలిగా చుంచు వరలక్ష్మిని నియమిస్తూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్ర యాదవ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలన్నారు. ఇంటి స్థలం, ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. నాపై నమ్మకంతో అధ్యక్షురాలి పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్, జిల్లా ఉపాధ్యక్షుడు కొంతం యాది రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కారింగుల నరేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు జోర్కా రామ్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆడాల యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క జంగయ్య గౌడ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.



# అమ్మ సేవ ట్రస్ట్ సీఈఓ గంగ దేవి సత్య ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిఖరం

- ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసు చౌదరి.

**ఎల్బీనగర్ నీలగిరి వార్త :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అమ్మ సేవ ట్రస్ట్ చైర్మన్ గంగాదేవి సత్యవతి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చింతలకుంట ఇంటర్నెట్స్ కాలనీ ఫేస్ 2 , ప్లాట్ నెంబర్ 35 లో మెగా రక్తదాన శిఖరం ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా





భగవద్గీత ప్రాక్టికల్ లైఫ్ నాగోల్ జైపూరి కాలనీలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ మెగా రక్తదాన శిబిరంలో 50 మంది రక్తం దానం చేయడం జరిగింది. మిత్ర బ్లడ్ బ్యాంక్ వారికి అమ్మ సేవా ట్రస్ట్ ద్వారా బ్లడ్ అందించడం జరిగింది. అనంతరం అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే భగవద్గీత లైఫ్ ఫౌండర్ ఎల్. మంజుల చేత భగవద్గీత కార్యక్రమం అమ్మ సేవా ట్రస్ట్ ద్వారా చేపట్టారు. నాగోల్ జైపూర్ కాలనీ లో ఉన్నటువంటి ఎంతో మంది మహిళలు అక్కడ ఉన్నటువంటి శివాలయం నందు ప్రనఃరుద్ధి ప్రారంభించడం జరిగింది. అనగా 30 సంవత్సరాలుగా శిథిలమై ఉన్న దేవాలమును మహిళలు పునః ప్రారంభం చేశారు. ఇందుకు గాను అమ్మ సేవ ట్రస్ట్ వారు వారికి సన్మానించడం జరిగినది.

# దేశ రక్షణలో వీరమరణం పొందిన వినయ్ భాను రెడ్డికి ఘన అంజలి

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

దేశ రక్షణ కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన అమరవీరుడు, సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి కుమారుడు లెఫ్టినెంట్ కల్నల్ ఉప్పల వినయ్ భాను రెడ్డి తృతీయ వర్ధంతి నేడు జెటీఆస్ – ఆనందబాగ్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మల్కాజిగిరి కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్ మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు, వినయ్ భాను రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ రక్షణలో వినయ్ భాను రెడ్డి ప్రదర్శించిన అసమాన ధైర్య సాహసాలను, వారి త్యాగాన్ని నాయకులు కొనియాడారు. ఆయన అమరత్వం భావి తరాలకు స్ఫూర్తిదాయకమని, దేశ సేవలో ప్రాణాలర్పించిన వీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని సంపత్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వినయ్ భాను రెడ్డి కుటుంబ సభ్యులు మరియు మల్కాజిగిరి వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంజలి ఘటించారు.



# ప్రజావాణి పెండింగ్ ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజావాణి లో 119 దరఖాస్తులు స్వీకరణ ప్రజావాణికి ప్రజలు జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కొరకు వస్తారని, వారి ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 119 పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని, అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల వారిగా మున్సిపాలిటీలు, పంచాయతీ రాజ్, అటవీ శాఖ, డీఆర్డీఏ, ప్రణాళిక శాఖ, భూ సేకరణ విభాగాలకు చెందిన అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై వివరణ ఇవ్వాలని కోరారు. వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్



ప్రకారం ప్రజలు,.ప్రజా ప్రతినిధులు నిర్వహించిన కార్యక్రమాలను తప్పని సరిగా ఫోటోలు పంపించాలని సూచించారు. ప్రతి రోజూ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు , వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని, ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి జడ్.పి సి ఇ ఓ సుధీర్,ఆర్ డి ఓ వాసు చంద్ర,ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యరథి డిగ్రీ కాలేజ్‌లో ట్రాఫిక్ అవగాహన సదస్సు

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

చింతల్‌లోని భాగ్యరథి డిగ్రీ కాలేజ్‌లో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు మరియు రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వి. నర్సింహా రావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ట్రాఫిక్ నియమాలు, రహదారిపై పాటించాల్సిన జాగ్రత్తలు, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్‌లో మెసేజ్‌లు టైప్ చేస్తూ నడవడం లేదా డ్రైవింగ్ చేయడం, రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించకపోవడం వలన జరిగే ప్రమాదాలు మరియు మరణాలపై వీడియోలు చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

అలాగే భారతీయ న్యాయ సంహిత (దీబీజ)లోని సెక్షన్ 105 గురించి కూడా వివరించి, చట్టాలను ఉల్లంఘించినట్లయితే ఎదురయ్యే శిక్షల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలి, అలా చేస్తేనే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం మరియు



మూడో సంవత్సరం విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ట్రాఫిక్ భద్రతపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో రహదారి భద్రతపై బాధ్యతా భావాన్ని పెంపొందించేందుకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

# కేజీబీవీ చౌదర్‌గూడలో 'గణితం - ప్రేరణ' అవగాహన సదస్సు

## ప్రముఖ గణిత నిపుణులు పాండు రంగయ్య

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

**చౌదర్‌గూడ, మార్చి 16:**

విద్యార్థుల్లో గణితం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడమే లక్ష్యంగా చౌదర్‌గూడ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (ఖ+దీఎ) లో ఈరోజు "గణితం మరియు మోటివేషనల్ సెషన్" ఘనంగా నిర్వహించబడింది.

**ముఖ్య అతిథి ప్రసంగం:**

ఈ కార్యక్రమానికి ప్రముఖ గణిత శాస్త్ర నిపుణులు పాండు రంగయ్య గారు హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:

గణితం – ఒక ఆట: గణితం అంటే భయం కాదు, అది ఒక ఆట అని, సరైన పద్ధతుల్లో నేర్చుకుంటే అత్యంత ఆసక్తికరమైన సబ్జెక్టు అని వివరించారు.

సులభమైన మెళకువలు: క్లిష్టమైన లెక్కలను సులభంగా ఎలా సాధించాలో విద్యార్థులకు ప్రత్యక్షంగా నేర్పించారు. లక్ష్య సాధన: కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదవాలని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

**కార్యక్రమ విశేషాలు:**

ఈ మోటివేషనల్ సెషన్‌లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పాండు రంగయ్య గారి బోధన శైలి విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా జయించాలో ఆయన వివరించిన తీరు విద్యార్థుల్లో కొత్త



ఉత్సాహాన్ని నింపింది.

ముగింపు: ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారి (రూా) మరియు ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ, పాండు రంగయ్య వంటి నిపుణుల సలహాలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయని, వారి భవిష్యత్తుకు ఇవి పునాదులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# రైతులు కూరగాయల పంటల సాగు విస్తీర్ణం పెంచాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్. నిలగిరి వార్త :మార్చ్ 16:**

రైతులు జిల్లాలో కూరగాయల పంటల సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని తన చాంబర్లో సోమవారం పలువురు రైతులకు, ఉచిత ఐదు రకాల కూరగాయల విత్తనాలు గల కిట్ లను అందించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రైతులు కూరగాయల సాగును పెంచేలా కృషి చేయాలని అన్నారు. ఐదు రకాల కూరగాయల విత్తనాలు గల కిట్ ల ద్వారా రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. ఈ విత్తనాల ద్వారా నాణ్యమైన కూరగాయలు ఉత్పత్తి అవుతాయని పేర్కొన్నారు. రైతులందరూ ఈ విత్తనాలను సాగు చేసేలా దృష్టి సారించాలని సూచించారు. ఉద్యానవన పంటల అధికారుల మండలాలలో ఈ విత్తనాల కిట్లు పంపిణీ చేయబడతాయని వివరించారు. ఈ విత్తనాలు అర ఎకరంలో సాగు చేయడానికి సరిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన పంటల అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన కక్కునూరి వెంకటేష్ గుప్తా..

- ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

మార్చ్ 16:- భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన కక్కునూరి వెంకటేష్ గుప్తా ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించి, హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ భాజాపా సీనియర్ నాయకులు, న్యాయవాది, పట్టణ ఆర్యవైశ్య సలహా సంఘం సభ్యులు కక్కునూరి వెంకటేష్ గుప్తా షాద్ నగర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి ఆర్యవైశ్య సంఘానికి ఎంతో సేవలు అందించిన వెంకటేష్ గుప్తా కు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పదవి రావడం సంతోషకరమని వారు పేర్కొన్నారు.



# రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి కలను సాకారానికి సహకరించండి

- పార్టీలకు అతీతంగా లబ్దిదారులకు ఇళ్ళు ఇవ్వాలి
- సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ రాజస్వ మండల అధికారి తాహిశీల్దార్ కి ఐ ఎన్ టి యు సి విజ్ఞప్తి

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చిరకాల వాంఛ నిరుపేదలకు ఇళ్లు అందించాలనే సంకల్పంతో హుజూర్ నగర్ పట్టణ శివారులోని ఫణిగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి గుట్ట వద్ద నిర్మాణాలు చేపట్టిన ఇందిరా ఆదర్శ మోడల్ కాలనీలో అర్హులైన వారికి ఇండ్లు అందజేసి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలను సాకారం చేయాలని ఐ ఎన్ టి యు సి హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య గౌడ్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ రాజస్వ మండల అదికారి,తహసిల్దార్ కు అర్హులైన పెద వారితో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యరగాని గురవయ్య మాట్లాడుతూ రామస్వామి గుట్ట దగ్గర నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల మోడల్ కాలనీకి సంబంధించిన లబ్దిదారుల డ్రాఫ్ట్ లిస్ట్ ఇటీవల అధికారులు విడుదల చేసిన విషయం తెలిసిందేనని, ప్రభుత్వాధికారులు విడుదల చేసిన ఇందిరమ్మ మోడల్ కాలనీ లబ్ధిదారుల డ్రాప్ లిస్టులో కొంతమంది అనర్హులే ఉన్నారని,అనర్హులైన వారికి లిస్టులో చోటు దక్కకపోవడం శోచనీయమని అన్నారు. మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రమను వృధా చెయ్యవద్దని,వారి ఆశయ సాధన కొరకై హుజూర్ నగర్ పట్టణంలోని 28 వార్డులలో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇల్లును అందించడమే లక్ష్యంగా నిర్మించిన మోడల్ కాలనీలోని ఇళ్లు అందించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. డ్రాప్ లిస్ట్ ఫైనల్ లిస్ట్ కాదని, డ్రాఫ్ట్ లిస్ట్ లో అనర్హులు ఉంటే తొలగిస్తామని అధికారులు హామీ ఇచ్చారని,అర్హులకు ఎట్టి పరిస్థితుల్లోను అన్యాయం జరగదని అధికారులు తెలిపారు అని అన్నారు. పేర్లు రాని వారు మరోసారి సంబంధిత కార్యాలయంలో నమోదు చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఓనత లలిత, చప్పిడి నర్సమ్మ,నాగమ్మ,నాగలక్ష్మి,భారతి మెరిగ కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# కొత్త సర్పంచులు గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

## - ఎంపీడీవో శేషగిరి శర్మ

**నీలగిరి వార్త / మార్చి 16 / మిర్యాలగూడ ప్రతినిధి :శంకర్**

రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణ కొరకు సమావేశం ఏర్పాటు చేసి అందులో గ్రామ పంచాయతీ నిధుల నుండి పైపులైను రిపేరు గేట్ వాల్ రిపేర్ లు ఓపెన్ టాప్స్ కు ఆన్ ఆఫ్ లో బిగించడం మోటార్ల రిపేర్లు మొదలగునవి చేపట్టుట చేయాలని తెలిపినారు. కొత్త మోటార్లు కొనుగోలుకు అద్దె బోర్లు చెల్లించుట ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు రిపేర్లు మొదలగునవి ప్రతిపాదనలు పంపుటకు సమావేశంలో పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్లకు సూచించారు. ఉపాధి హామీ పథకం నుండి అమలు చేయు గ్రామపంచాయతీ భవనములు వివో భవనములు సిమెంటు రోడ్లు అంగన్వాడి భవనములు టాయిలెట్స్ ఇంకా ప్రారంభం కాని వాటి గురించి వెంటనే ప్రారంభించాలని గౌరవ సర్పంచ్లకు సూచించినారు. 31 మార్చి లోపల వాటిని పూర్తిచేయాలని తెలిపినారు. ఉగాది పండుగకు చివరి దశ నిర్మాణంలో ఉన్న ఇండ్లను సామూహిక గృహప్రవేశం చేయుటకు లబ్ధిదారులను ప్రోత్సహించాలని తెలిపినారు. ప్రతి గ్రామంలో 100% టాక్స్ వసూలు చేయాలని తెలిపినారు అదేవిధంగా వచ్చే సంవత్సరం పన్ను వసూలు డిమాండ్ తయారు చేయాలని తెలిపారు. అన్ని గ్రామాలలో తడి చెత్త పొడి చెత్త ప్రతి ఇంటి నుండి సేకరించి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించి సేంద్రియ ఎరువు తయారు చేయాలని తెలిపారు. ఇంకా మొక్కలు మొలకెత్తని నర్సరీలలో మేలు రకమైన నారు తెచ్చి నాటించి జూన్ నెలలో వనమహోత్సవం కార్యక్రమానికి ఐదారు ఫీట్ల మొక్కలను పెంచి సిద్ధం చేయాలని తెలిపినారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఆదర్శవంతమైన గ్రామాలు తయారు చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జి వెంకట్ రెడ్డి, ఎంపీడీవో శేషగిరి శర్మ, ఎంపీ ఓ రాఘవరావు, డివిజన్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపీ ఓ రమేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ భవాని, పి ఆర్ ఏ ఈ వరలక్ష్మి, అన్ని గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# వేద కిడ్నీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకుని రావడం హర్షణీయమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ లో ప్రముఖ వ్యాపారవేత్త గుర్రం సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వేద కిడ్నీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ వేద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ హాస్పిటల్ గా ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి లు ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ హాస్పిటల్ నందు కిడ్ని విభాగం, డెంటల్, నెఫ్రాలజి, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, స్పైన్ సర్జరీ, జనరల్ సర్జరీ వైద్య సేవలు అందిస్తామని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సాయి కుమార్ రెడ్డి, డాక్టర్ ప్రవళ్లిక రెడ్డి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, ఛివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు దారావత్ వీరన్న నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములపల్లి వాసుదేవరావు, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ళ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, మాజీ జెడ్పిటిసి రాజేష్ నాయక్, డీసీసీ మాజీ కార్యదర్శి అయూబ్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, నాగేల్లి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య మహాసభ సూర్యాపేట పట్టణ అధ్యక్షునిగా అవకాశం కల్పించండి

- సుధాకర్ పివిసి చైర్మన్ మీలా మహదేవ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కలకోట లక్ష్మయ్య.
- సూర్యాపేట ఆర్యవైశ్య సంఘం పట్టణ ఎన్నికల బరిలో "కలకోట".

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా అవకాశం కల్పిస్తే సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్యులందరికి అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి, పేద ఆర్యవైశ్యులను అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ 104ఎా గో సేవ ఇంచార్జ్ కలకోట లక్ష్మయ్య అన్నారు. రానున్న ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల్లో సూర్యాపేట పట్టణ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ తన మిత్రబృందంతో సోమవారం సుధాకర్ పివిసి చైర్మన్ మీలా మహదేవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలకోట లక్ష్మయ్య మాట్లాడుతూ.. అభిమానుల కోరిక మేరకే పట్టణ సంఘం ఎన్నికల బరిలోకి వచ్చానని, సూర్యాపేట ఆర్యవైశ్య సంఘం ఎన్నికల బరిలో అధ్యక్షునిగా ఉండేందుకు గతంలోనే మీలా మహదేవ్ అనుమతి పొందానని, దానిని మరొకసారి గుర్తు చేయడానికి తన మద్దతుదారులతో కలసి వారిని కలవడం జరిగిందని తెలిపారు. మీలా మహదేవ్ ఇచ్చిన మాట ప్రకారం ఆర్యవైశ్యులందరిని కలుపుకుపోయి సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మద్దతుదారులు సైతం లక్ష్మయ్య ను బలపరుస్తూ ముక్తకంఠంతో సంఘీభావం తెలిపారు. అనంతరం మీలా మహదేవ్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. సంఘ అధ్యక్షుడిగా కలకోట లక్ష్మయ్య ఉండేందుకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కష్టపడి పనిచేసేవారికి తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని, అందరూ కలసికట్టుగా సంఘం అభివృద్ధికి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త, సుధా బ్యాంకు వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, వాసవి క్లబ్ సభ్యులు గుండా శ్రీధర్, బిక్కుమళ్ల కృష్ణ, చల్లా లక్ష్మయ్య, పసుమర్తి కృష్ణమూర్తి, మంచాల శ్రీనివాస్ గుప్త, వంగవేటి రమేష్, శ్రీరంగం రాము, తల్లాడ చందన్, జూలకంటి నాగరాజు, గుమ్మడవెల్లి శ్యామ్ సుందర్, తల్లాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోగరు రమేష్, నాయనమ్మ తోగరు

- "సక్కుబాయమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన"
- "కోదాడ మాజీశాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 16**

మునగాల:మండలపరిధిలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోగరు రమేష్, నాయనమ్మ తో సక్కుబాయమ్మ, గారి దశదినకర్మ కార్యక్రమానికి, సోమవారం కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్,హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్, మాజీ సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ,తోగరు సీతారాములు,మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్, బిఆర్ఎస్ పార్టీమండల ఉపాధ్యక్షులు సోమపంగు సైదులు, సర్పంచ్ బుసి వెంకటేశ్వర్లు, దొంగరి శ్రీనివాస్ రావు,ఆంజనేయులు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు.



# కిడ్జి మౌంట్ లిటెరా జీ స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణంలోని కిడ్జి మౌంట్ లిటెరా జీ స్కూల్లో సోమవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరవ తరగతి విద్యార్థిని చిలివేరు లాస్య శ్రీ డిప్యూటీ కలెక్టర్ గా పాఠశాలకు విచ్చేసి అద్భుతమైన పాత్రను పోషించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాల తరగతి గది నుండి విద్యార్థులు నేర్చుకున్నటువంటి అంశాలను నిర్భయంగా నిక్కచ్చిగా బోధించేందుకు ఏర్పాటు చేసినదే స్వపరిపాలన దినోత్సవం తెలిపారు. ప్రతి విద్యార్థిని ఆయా రంగాలలో తీర్చిదిద్దేందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను అందించే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ భవన్ ముట్టడిలో పాల్గొన్న జరుపుల లక్ష్మి

- బిజెపి ప్రభుత్వ చేతగానితనంతోనే దేశంలో గ్యాస్ కొరత
- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మి

**దేవరకొండ నీలగిరి వార్త**

కేంద్రంలోని ఎన్డిఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను దేశ ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారని అందుకు నిరసనగా ఢిల్లీలో యువజన కాంగ్రెస్ అధ్యర్యంలో సోమవారం పార్లమెంట్ భవన్ ముట్టడిలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి చేతగాని పాలనకు నిదర్శనం దేశంలో గ్యాస్ కొరతే సాక్ష్యం వంట గ్యాస్ కొరతతో సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర ప్రభుత్వం పైకి మండిపడ్డారు. గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారాన్ని మోపిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు సరఫరా కూడా చేయలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. పేదలు మధ్యతరగతి కుటుంబాలు వంట గ్యాస్ కోసం ఇబ్బంది పడుతున్నారని ఇది కేంద్ర ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఖాలీద్ కో –ఇంచార్జ్ భవ్య మరియు జైస్వాల్ రోహిణి , యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి చరణ్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# హుండీ లెక్కింపు

**చండూరు నీలగిరి వార్త మార్చి 16,**

మండలకేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయం తుమ్మలపల్లి లో ప్రముఖ పుణ్యక్షేత్రం లో భక్తులు మొక్కుబడిగా సమర్పించుకున్న 18,08,120=00 హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమం సోమవారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య, పారదర్శక నిబంధనల అనుసారం ముగిసింది. ఆలయ ప్రాంగణంలోని ప్రత్యేక హాల్లో ఉదయం ప్రారంభమైన ఈ ప్రక్రియ మధ్యానం వరకు కొనసాగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు ధర్మకర్తల మండలి సభ్యుల ప్రత్యక్ష పర్యవేక్షణలో హుండీలను తెరిచారు. లెక్కింపు కేంద్రం వద్ద నిరంతర సి.సి. కెమెరాల నిఘాతో పాటు గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. లెక్కింపు పూర్తయిన వెంటనే సేకరించిన మొత్తాన్ని ఆలయ అధికారిక బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి పనులకు, మెరుగైన వసతుల కల్పనకు వినియోగించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయపల్లి రాజేష్ గౌడ్ ఉప సర్పంచ్ కూరుపాటి నిర్మల లక్ష్మణ్. దేవాలయ కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామ లింగారెడ్డి ఆలయ ధర్మకర్తలు, బోయపల్లి రాములు గౌడ్ జిల్లా నరసింహా కురుపాటి వెంకటమ్మ ఎక్స్ అపిషియో మెంబర్ కారువంగ నరసింహ శర్మ కార్యనిర్వాహణాధికారి అంబటి నాగిరెడ్డి, సిబ్బంది వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.









# సమగ్ర శిక్షణ ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలి....

- ఉద్యోగ భద్రత కల్పించే వరకు పోరాటం ఆగదు....
- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్ రెడ్డి.....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 16**

మునగాల:కేజీబీవీ, సమగ్ర శిక్ష, యూఆర్ఎస్ విభాగాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కనీస బేసిక్ పే అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి. శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కోదాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా రూ. 1,000 ఇంక్రిమెంట్ ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సమ్మె కాలపు 29 రోజుల వేతనాన్ని తక్షణమే చెల్లించాలన్నారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. డిమాండ్లు నెరవేర్చకుంటే మార్చి 20న చలో అసెంబ్లీ నిర్వహిస్తామని హెచ్చరించారు. సిఐటియు నాయకులు ముత్యాలు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, మండల బాధ్యులు శ్రీరంగరాజు, విక్రమ్ రెడ్డి, ఆంజనేయులు, నరసింహారావు, గోపయ్య, సక్రు, బాలరాజు, సీనియర్ కార్యకర్తలు ఎం శ్రీనివాసరావు, ఏ బచ్చయ్య, సమగ్ర శిక్ష ఉద్యోగులు శ్రీను,ప్రమీల, హైమావతి, వెంకటరమణ, సుజాత,సీతారాం, సురేష్,కేజీబీవి ఉపాధ్యాయులు ఆసియా, జ్ఞాన మంజరి, నాగేంద్ర, పిటిఐ ఉపాధ్యాయులు మీర్జా, నాగేశ్వరరావు,అర్వపల్లి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీలో ముఖం ఆధారిత ఫోటోతో హాజరు రద్దు చేయాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య.

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మార్చి 16 :**

ఉపాధి హామీలో ముఖం ఆధారిత ఫోటోతో సంబంధం లేకుండా హాజరు వేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .సోమ వారం గట్టుప్పల మండల కేంద్రంలో జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాని సందర్శించి కార్మికుల సమస్య లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఉపాధి హామీ చట్టం లేకుండా చేయాలని దురుద్దేశంతో అనేక సవరణలు చేస్తూ చట్ట ఉద్దేశానికి తూర్లు వచ్చే పద్ధతుల్లో వ్యవహరిస్తున్నాడని ఆయన విమర్శించారు .బడ్జెట్లో నిధులను తగ్గిస్తూ ఉపాధ్యాయులు కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులతో చట్టాన్ని కొనసాగించాలని చట్టం పేరు మార్పు చేసి అనేక సవరణలు చేయడం వలన పొమ్మనకుండానే పొగబెట్టినట్టుగా కూలీలను చట్టానికి దూరం చేయడం జరుగుతుందని అందులో భాగంగా కొత్త బిల్లు తేవడం అనేది జరిగింది. దీని ఫలితంగా ఉపాధి హామీ భవిష్యత్తులో ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో పడవుగా ఉన్న భూములన్నీ సేద్యంలోకి వచ్చాయి ఫలితంగా పేద రైతుల ఆర్థిక వెసులుబాటు పెరిగిందని కూలీలకు కూలి రేట్లు కూడా పెరగడం జరిగిందని దీని ఫలితంగా పేదల బ్రతుకుల్లో కొంత మనోధైర్యం పెరిగిందని ఆర్థిక వెసులుబాటు కలిగిందని ఉపాధి హామీని యధా విధిగా కొనసాగించి వి బి జి రామ్ జి బిల్లును రద్దు చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలంటే కేంద్ర బడ్జెట్ లో 2.5 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంవత్సరాల తరబడి ఉపాధి హామీలో పనిచేస్తున్న సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచి నెలనెలా ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని తద్వారా ఉపాధి హామీ చట్టం సక్రమంగా అమలు కావడానికి అవకాశాలు ఉంటాయని అన్నారు.ఉపాధి హామీలో మెట్ల వ్యవస్థను పునరుద్ధించాలని సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలి కూలీలందరికీ పనిముట్లు ఇవ్వాలి నూతనంగా దరఖాస్తు చేసుకున్న కార్మికులకు జాబ్ కార్డులు ఇవ్వాలి పనిచేసే చోట వాటర్ టెంట్ మెడికల్ కిట్టు సౌకర్యాలు కల్పించాలి పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి 800



రూపాయలు బార్య భర్తలకు 200 రోజులు పని దినాలు కల్పించి. సీనియర్ మేట్లకు ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఆత్మీయ భరోసా పేరుతో వ్యవసాయ కార్మికులకు ప్రతి కుటుంబానికి 12000 రూపాయలు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడిచిన నీటికి అమలు నోచుకోలేదని వెంటనే ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని అలాగే కేరళ రాష్ట్ర ప్రభుత్వం తరహాలు 50 ఏళ్లు నిండిన వ్యవసాయ కార్మికులందరికీ 5000 రూపాయలు వ్యవసాయ కార్మిక పెన్షన్ ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

చట్ట రక్షణ కార్మికుల హక్కుల కోసం ఈ నెల 24న ఢిల్లీలో జరుగు ఆందోళన కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో లిరైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం వ్యవసాయ కార్మిక సంఘం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్ గ్రామ అధ్యక్షులు పెద్దగోని అండాలు ఉపాధ్యక్షులు భీమగోని భాగ్యలక్ష్మి ప్రధాన కార్యదర్శి నీలా స్వప్న సహాయ కార్యదర్శి ఎం డి రహీం కోశాధికారి సిలివేరు స్వాతి ఉపాధి కూలీల సంఘం గ్రామ నాయకులు నల్లవెల్లి వెంకటయ్య. పగిళ్ల రేణుక. సిలువేరు అంజయ్య. బోయపల్లి లలిత. పెద్దగాని రేణుక. నీలా భ్రమరాంబ. నల్లవెల్లి యాదమ్మ. తిరందాసు సుగుణ. పగిళ్ల రేణుక. వాయిల్ల విజయ. కుండే పద్మ. పెద్దగోని సూర్యకళ బీమాగొని కవిత తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

- కోదాడ తహాశీల్దార్ కార్యాలయం వద్ద బీజేపీ నిరసన....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 16**

మునగాల:ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షులు గాదరి పుల్లారావు విమర్శించారు. సోమవారం కోదాడ తహాశీల్దార్ కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి, రైతు భరోసా, కల్యాణ లక్ష్మి వంటి పథకాలు ఇప్పటికీ అర్హులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన రెవెన్యూ సదస్సులతో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు, గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం వల్ల విద్యార్థులు, యువత నష్టపోతున్నారని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కోదాడ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్, నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు, అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఎడ్లపల్లి వెంకట నరసయ్య, జిల్లా కార్యదర్శి ఎరగాని కళావతి, ఎరగాని రాధాకృష్ణ, రెడ్డి బోయిన జ్ఞానేంద్ర, మేకల నాగరాజు, ఎడ్లపల్లి రామారావు, వనం నాగేశ్వరావు, వంగాల పిచ్చయ్య, కనుమర్లపూడి శ్రీహరి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# షీ టీమ్ బృందాలతో మహిళలకు రక్షణ

- ఆన్లైన్ గేమ్ యాప్ లో పడి భవిష్యత్తును పాడు చేసుకోవద్దు - షి టీమ్ ఎస్సై మల్లేష్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 16**

మునగాల: మండలపరిధిలోని గౌరవ నీయులు సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీ కె నరసింహ, ఐపిఎస్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, సూచనల మేరకు, కోదాడ డిఎస్పి శ్రీనివాస రెడ్డి అధ్వర్యంలో షి టీమ్ సిబ్బంది మునగాలమండలపరిధిలో గల ఆకు పాముల నందు,మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ పాఠశాల (బాలురు) లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి కోదాడ షి టీమ్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ, విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా ప్రస్తుతం సమాజంలో ఉన్న పరిస్థితుల గురించి, బెట్టింగ్ యాప్ లు, ఆన్లైన్ గేమింగ్ యాప్ ల మాయలో పడి తమ భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని సూచించడం జరిగింది. లోన్ యాప్ ల ఉచ్చు లో పడి తమ ప్రాణాలు తీసుకోవద్దని కోరినారు. యువత గంజాయి మత్తులో పడి, దానికి బానిస అయి తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారని తెలియజేశారు.మేసేజ్ ల రూపంలో గాని, అసభ్యకరమైన పదజాలంతో దూషించడం గానీ, ఫోన్ లు చేసి గాని, మహిళల ఆత్మ గౌరవానికి ఇబ్బంది కలిగించే ఎటువంటి చర్యలకు పాల్పడిన కఠినంగా శిక్షించబడతారని హెచ్చరించడం జరిగింది. షి టీమ్ గురించి, సైబర్ నేరాల గురించి, షి టీమ్ ను సంప్రదించడం ఎలా అనే విషయం గురించి, అత్యవసర సమయాల్లో చేయవల




సిన 100 డయల్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శోభా రాణి, షి టీమ్ మహిళా హెడ్ కానిస్టేబుల్ కవిత, కానిస్టేబుల్ సాయి జ్యోతి, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి “కళ్యాణ లక్ష్మి“ పేదలకు వరం

- మండల కాంగ్రెస్ పార్టీఅధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 16**

మునగాల:ప్రభుత్వం అమలు చేసున్న కల్యాణ లక్ష్మి పథకం పేదలకు వరమని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు అన్నారు. మండల పరిధిలో వెంకట్రామపురం అవాస గ్రామమైన ఎస్ఎంపేట లో సోమవారం ఇద్దరు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,చెక్కులను అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,కల్యాణ లక్ష్మి పథకం పేద ఆడ పడచులు పెళ్లిళ్లకు ఇబ్బందులు పడకూడదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తుంద ని అన్నారు.ఈపథకం పేదలకు ఎంతో లాభదాయకంగా ఉందని తెలిపారు.ఈకార్యక్రమంలో సొసైటీ మాజీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు,వార్డుసభ్యులు రాయల సాయి, కొల నర్సయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బిక్షమయ్య లబ్దిదారులు కొలగాని అఖిల, బెల్లంకొండ ఇందు, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ, కాంగ్రెస్ పార్టీ యువకుల మధ్య ఘర్షణ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలోనే గొడవ అయినట్లు సమాచారం

- కేసు నమోదు చేసి చండూరు పోలీసులు

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి మార్చి 16 :**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం బీజేపీ, కాంగ్రెస్ పార్టీ యువకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. యువకులు గొడవ పడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. చండూరు మున్సిపాలిటీ లోని ఓ టీ స్టాల్ వద్ద పబ్లిక్ గా యువకులు గొడవ పడటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికులు, భాదితులు, చండూరు పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. చండూరు టౌన్ లోని జాగిరి టీ స్టాల్ వద్ద టీ తాగేందుకు బీజేపీ పార్టీకి చెందిన దోటి కిరణ్ అతని స్నేహితులు వెళ్లారు. ఈ క్రమంలో అక్కడికి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి చెందిన బెల్లం కొండ వినయ్, మొగుదాల రవి కి మధ్య ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో తనతో పాటు సంగెపు నరేష్, దోటి శివ, భీమనపల్లి గణేష్, సామరాజు, దోటి నరేష్, ఇడికూడ మెహన్, చెరి పల్లి వెంకన్నపై కాంగ్రెస్ నేతలు దాడి చెశారని దోటి కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.



# ఘనంగా ఈదమ్మ అమ్మవారి పూజలు

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మార్చి 16:**

గట్టుపల్ మండలంలోని తెరటుపల్లి గ్రామంలో వడ్డెర కులస్తుల కుల దైవమైన ఈదమ్మ తల్లి నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం అమ్మవారికి కులం పెద్దలు పంచామృతాభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి సుందరంగా అలంకరించారు. అర్చకులు అశోక్ మంత్రోచ్చారణతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించ్చారు.భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈద మ్మ తల్లిని వేడుకోవడం వల్ల గ్రామంలోనీ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులు కలుగుతాయని భక్తుల విశ్వాసంతో అమ్మవారిని ప్రార్థించి మెక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఎంజీఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

- సూపరింటెండెంట్ డా. హరీష్ చంద్రరెడ్డి హామీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 3194 (ఐ యన్ టీ యూ సి ) యం జీ యం బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు పి.శాంతి కుమారి అధ్యక్షతన బత్తిని సుదర్శన్ గౌడ్ ఐ యన్ టీ యూ సి 3194 స్టేట్ వైస్ ప్రెసిడెంట్, చైర్మన్ ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిపాక కార్తీక్ సగర మరియు కోశాధికారి యం డి సల్మా ల ఆధ్వర్యంలో యం జి యం హాస్పిటల్ ఆఫీస్ లో కలిసి యం ఎల్ ఎ చేతుల మీదుగా నూతన సంవత్సరం క్యాలెండరు ఆవిష్కరణ ఘనంగా జరిగింది." ఈ సందర్భంగా స్టేట్ వైస్ ప్రెసిడెంట్, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుచూ యం జి యం హాస్పిటల్ లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు మీద రీప్రజెంటేషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మా సమస్యలు అన్నింటిని తప్పకుండా పరిష్కారం చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా డా హరీష్ చంద్రా రెడ్డి మాట్లాడుచూ యం జి యం హాస్పిటల్ లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు మా దృష్టికి తీసుకు వస్తే తప్పకుండ పరిష్కారం చేస్తామని, అలాగే యం జి యం హాస్పిటల్ లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ విదుల పట్ల అంకిత భావం తో, సక్రమంగా విధులు




నిర్వహించి హాస్పిటల్ కు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి వరంగల్ యం జి యం బ్రాంచ్ ఉపాధ్యక్షురాలు బి. సుజాత, మరియమ్మ, నాగమణి, నిఖిత మున్వారున్నిసా, ప్రమీల, సుజాత, అరుణ, వెంకట రమణ, రమేష్,సునీత, బిక్సపతి,సాయి, దివ్య, రమ్య, శోభ, రజిని, అనురాధ, నాగజ్యోతి, ద్రౌపది, మదుల, సరలా రాణి, రాజేశ్వరి, జ్యోతి, సుధారాణి, అర్చన, అశోక్,ఆర్. సునీల్, తిరుపతి రెడ్డి, రజిని, రామ్ రాజ్, జయరాజ్,సుమలత , మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు కు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ను వెంటనే అమలు చేయాలి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ , ఎంపీడీవో లకు వినతి పత్రం ఇచ్చినారు...ఈ కార్యక్రమంలో పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని రైతులు 2 లక్షల రూపాయల రుణమాఫీ అమలు జరపాలని మూడు దఫాలుగా రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని, మహిళలకు 2500 రూపాయల పెన్షన్ వెంటనే ఇవ్వాలని కల్యాణ లక్ష్మి పథకం లో లక్ష రూపాయలకు తోడుగా తులం బంగారాన్ని ఇవ్వాలని చదువుకునే బాలికలకు స్కూటీలను ఇవ్వాలని, రైతు కూలీలకు 12 వేల రూపాయల సహాయం అందించాలని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే అమలు జరపాలని నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొవనాసి దుర్గారావు, షరీఫ్ దీన్, మండల



ఉపాధ్యక్షులు కొండా హర్ష గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, యువమోర్చా ప్రధాన కార్యదర్శి జెల్ల సురేష్, మన్నే రాధాకృష్ణ,కట్టా అప్పారావు, పుట్టా సత్యనారాయణ, బానోతు శ్రీనివాసరావు,భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలకై ఖమ్మం జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు

- యూనియన్ల కతీతంగా మద్దతు తెలిపిన జర్నలిస్టులు
- ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్
- ఖమ్మం ప్రెస్ క్లబ్ లో రిలే నిరాహార దీక్షలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి16:**

జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఖమ్మం జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై ఖమ్మం ప్రెస్ క్లబ్లో సోమవారం రిలే నిరాహార దీక్షలు ఉదయం 10 గంటలకు ప్రారంభించి సాయంత్రం 5గంటకు ముగించారు. తిరిగి మంగళవారం ఉదయం 10 గంటలకు రిలే నిరాహారదీక్ష ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు మాట్లాడుతూ.. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించబడిన 23.02 ఎకరాల భూమిని సొసైటీలో సభ్యత్వం కలిగిన 320 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రజా సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి పాటుపడే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల చేత లబ్ధి చేకూరే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జర్నలిస్టులకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాల కోసం భూధాన్ భూమి, వెలుగుమట్ల పేద ప్రజలు సాధించిన పోరాటంను జర్నలిస్టులు ఆదర్శంగా తీసుకొని పోరాటం చేయాలని



కోరారు. సంఘీభావం తెలిపిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ, పూలే అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దామాల సత్యనారాయణ, ఉద్యమ కారుల ఆకాంక్ష వేదిక బట్టు రాజేందర్ నాయక్, డెస్క్ జర్నలిస్ట్ నాయకులు కేతిరెడ్డి అచ్చిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కట్టెకోల చిన నరసయ్య, పసుపులేటి సత్యనారాయణ, అమరవరపు కోటేశ్వరరావు, ఉపేందర్, భద్రయ్య, ఉత్కంఠం శ్రీనివాస్, బండి కుమార్, సామ్రాట్ గుప్త, పులి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, కూరపాటి నరేష్, కిరా9 రమేష్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ చిన్ని, మంద వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు, నవాజీవన ప్రియా, బిక్షం, పాస్ట్ న్యూస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై చెత్త వేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోండి

## - జిల్లా కలెక్టర్/జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా చర్యలు తీసుకొని నగరంలో సమగ్ర శానిటేషన్ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని హన్మకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం బల్దియా పరిధిలోని 1వ 66వ డివిజన్లలోని హసన్‌పర్తి ప్రాంతంలో ఆకస్మికంగా శానిటేషన్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య పనుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రణాళికలో భాగంగా నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందించేలా వాలంటీర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్లు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్వచ్ఛ ఆటో డ్రైవర్లు కూడా తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

సమగ్ర శానిటేషన్ నిర్వహణ కోసం జవాన్లకు లాగ్‌బుక్‌లు అందజేసినట్లు తెలిపారు. జవాన్లు ప్రతిరోజూ తమ పరిధిలో నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమాలను లాగ్‌బుక్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే తమ పరిధిలో ఉన్న దుకాణాల నుంచి ట్రేడ్ లైసెన్స్ వసూళ్లను కూడా చేపట్టాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సహకారంతో ప్రతి గడపకు వెళ్లి తడి, పొడి చెత్తను వేరు చేసి అందించే విధానంపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని తెలిపారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజూ సూచించిన కార్యక్రమాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు.



అనంతరం స్థానికంగా ఉన్న డీఆర్‌సీసీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. హసన్‌పర్తి మార్కెట్ ప్రాంతంలో కొందరు రోడ్డు పక్కన కూరగాయలు విక్రయిస్తున్నట్లు గమనించిన కలెక్టర్, వారిని మార్కెట్‌లోనే అమ్మకాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, సానిటరీ సూపర్వైజర్ నరేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ భాషా నాయక్, ఆస్కి ప్రతినిధి రాజ్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం లో బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు

- సూర్య ప్రభ వాహనం ఊరేగింపు, నారాయణీయం పారాయణం,

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం శ్రీ వేణు గోపాలస్వామి దేవస్థానంలో ఉదయం సూర్యప్రభ వాహన సేవ జరిగింది అలాగే సాయంత్రం 5:15 నిమిషాలకు ఓరుగల్లు సౌందర్యలహరి వారి బృందం చోల్లేటి శోభరాణి పబ్బ జయశ్రీ దేవస్థాన మహిళా భక్త బృందం యిరుమల్ల రాజమణి, కొత్త మాధవి పబ్బ నర్మద బెజగం వనిత, బొచ్చు భాగ్యలక్ష్మి గారి ఆధ్వర్యంలో నారాయణియం పారాయణం జరిగినది అలాగే ఈ సంవత్సరము ఈ దేవాలయంలో లక్ష పుష్పార్చన కార్యక్రమం దేవస్థానం బ్రహ్మోత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపినం. అలాగే రేపు ఉదయం భూ వరాహిష్టి మధ్యాహ్నం 1:00 గంటలకు దేవస్థానం ముందు మహా అన్న ప్రసాద వితరణ సాయంత్రం అందంగా వైభవంగా కోలాటాలు, నృత్యాలతో రథోత్సవము జరుగునని ఆలయ చైర్మన్ ఇరుకుల్ల రమేష్ తెలిపినారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆరుట్ల గోపాలచార్యులు యాగ్నికులు గా రాఘవాచార్యులు బ్రహ్మోత్సవ కమిటీ దేవస్థాన పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు రేపటి కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని అధ్యక్షులు తెలియజేసినారు.





# ఇరాన్ పై అమెరికా యుద్ధం ఆపేయాలి, నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో సిపిఐ వరంగల్ మండల సమితి ఆధ్వర్యంలో ఇరాన్ పై అమెరికా యుద్ధం నిలిపివేయాలని నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయగా ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ హాజరై మాట్లాడుతూఇరాన్ పై అమెరికా యుద్ధం చేయడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర సంక్షోభం నెలకొందని అన్ని దేశాలు అమెరికాపై ఒత్తిడి తెచ్చి వెంటనే యుద్ధం ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న అసమర్థ విధానాల వల్ల దేశంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ తో పాటు అన్ని రకాల నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం ట్రంప్ కు మోకరిల్లి విధానాలను విడనాడి ధరలను తగ్గించే విధంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నదని లేదంటే మోడీ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్సా రవీందర్, తాళ్ల పెల్లి రాహేల, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మస్కే సుధీర్, పరికిరాల రమేష్, నాయకులు మనోహర్, బచ్చల స్వప్న, ఐత ప్రసాద్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.




# సిద్దిపేట జిల్లాలో వడగళ్ల వాన

- తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన

**హైదరాబాద్,మార్చి16 నీలగిరి వార్త**

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో సోమవారం వడగళ్ల వర్షం కురిసింది. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని పలు గ్రామాలను వడగళ్ల వాన వణికించింది. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసింది. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేసిన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో వడగళ్ల వర్షం కురిసింది. పట్టణంతో పాటు డివిజన్ వ్యాప్తంగా జరాసంఘం, కోహిర్, న్యాల్కల్, రాయికోడ్ మండలాల్లో వర్షపు జల్లులు పడ్డాయి. ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాలకు భారత వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. మహారాష్ట్ర నుంచి కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు ద్రోణి కొనసాగుతుందని వివరించింది. అందువల్ల భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. సోమవారం నుంచి వచ్చే నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణలో ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్, హైదరాబాద్, నల్గొండ, నిజామాబాద్ జిల్లాల్లో సోమ, మంగళ, బుధవారాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఈ క్రమంలోనే సోమవారం కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ మండలం హంగర్గ గ్రామంలో వడగండ్ల వాన కురవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. మరోవైపు హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. రాత్రి సమయంలో నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పిల్లల సంరక్షణ - అంగన్వాడి టీచర్ల బాధ్యత

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

42 డివిజను సీఆర్సీ బిల్డింగ్ ఉర్సు నందు ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు సిడిపిఓ విద్య అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా పోషణ మరియు ఆరోగ్యం పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారిని రాజమణి హాజరఇ అంగన్వాడీ టీచర్లు పిల్లల బరువులు ఎత్తులు కరెక్టుగా చూసి వారి పోషణ స్థితి తల్లిదండ్రులకు వివరించి శ్యాము,మ్యాము పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు,కార్పొరేటర్ మరుపళ్ళ రవి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు బిఎల్ఓ డ్యూటీ ఇతర పనులు చేస్తూ అంగన్వాడీ బాధ్యతలను నిర్వహిస్తూ పిల్లలని సంరక్షిస్తున్నారని తెలిపారు.సూపర్వైజర్ బత్తిని రమాదేవి పిల్లల బరువులు ఎత్తులు అంగన్వాడి సెంటర్లో చూసే విధానము కార్పొరేటర్లకి తల్లులకి వివరించారు. అనంతరం అంగన్వాడీ పిల్లలకు యూనిఫాంల పంపిణి మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు ముష్కమల్ల అరుణ పోషల పద్మ పల్లం పద్మ సూపర్వైజర్లు బత్తిని రమాదేవి,మాధవి ఛాయా, రమ,పద్మావతి ఏఎన్ఎం విజయ ఎఎల్ఎంసి కమిటీ సభ్యులు తల్లులు పిల్లలు అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.




# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి16:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ప్రజల అర్జీలను స్వీకరించారు. తల్లాడ మండలం మల్లారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కే. కిరణ్ కుమార్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పక్కనే ఖాళీగా ఉన్న ప్రభుత్వ బీసీ హాస్టల్ భవనంలోకి మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక నుంచి ఖమ్మం మూడవ టౌన్ ప్రాంతం గాంధీ చౌక్ లో ఉన్న ఈద్గాను మరమ్మత్తులు, గోడ నిర్మాణం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డీఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. వైరా మండలం కోష్టాల గ్రామానికి చెందిన వార్డు సభ్యులు వి. సాంబయ్య గ్రామ సర్పంచ్ తన ఇష్టానుసారంగా నర్సరీ మొక్కలను పెంచుతున్నారని గ్రామానికి నష్టం జరుగుతుందని నివారించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా ఎంపిడిఓ/ డి.ఎల్.పి.ఓ. కు రాస్తూ విచారించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా



వాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ పై కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరను వెంటనే తగ్గించాలి

- బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలి.
- సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం ఖిలా వరంగల్ మండల కేంద్రంలో వరంగల్, ఖమ్మం జాతీయ రహదారిపై పెరిగిన గ్యాస్ నిత్యవసర వస్తువు ధరలను తగ్గించాలని సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా పాల్గొని మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నియంతగా వ్యవహరిస్తూ తన ఆధిపత్యాన్ని చలాయించడం కోసం ప్రభుత్వ అధినేతలను ఎత్తుకెళ్లి నిర్బందించడ, ఇరాన్ పై ఇజ్రాయిల్ తో కలిస ఏకపక్షంగా దాడులు నిర్వహించి ప్రపంచ సంక్షోభానికి కారణమవుతున్నా భారత ప్రధాని నరేంద్రమోడీ ఆమెరికాను పల్లెత్తు మాట అనకుండా ఎవరి దగ్గర చమురు కొనాలో ఆమెరికా అధ్యక్షుడు అనుమతి తీసుకోవాల్సి రావడం ఆమెరి కాకు దాసోహమై దేశ స్వారభౌమత్వాన్ని మంటగలిపారని ఆక్షేపించారు యుద్ధం జరిగిన భారతదేశం వద్ద గ్యాస్ పెట్రోల్ నిలువలు ఉన్నాయని మేకపోతు గంభీరం చూపెట్టి ఇప్పుడు ఒకసారిగా ప్రజలపై భారం రుద్దే విధంగా గ్యాస్ ధరలను పెంచడం హేయమైన చర్య అని గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర ఒకేసారి రూ.60 పెంచడం, గ్యాస్ సిలిండర్ల తీవ్ర కొరత ఏర్పడడంతో హోటల్స్, హాస్టల్స్ మూసి వేసుకోవాల్సిన పరిస్థితి దాపురించి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని దుయ్యబట్టారు ఇది పూర్తిగా ప్రధాని నరేంద్రమోడీ బాధ్యతా రహితమైన విధానాలే కారణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించాలని




బ్లాక్ మార్కెట్ను అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్ వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సంఘీ ఏలేందర్ జిల్లా సమితి సభ్యులు తాళ్లపల్లి జాన్ పాల్ యాకాంబ్ర చారి సుంకరి భవాని రాజేందర్ నాయకులు ఎండి యాకూబ్ జెట్టి విజయలక్ష్మి బాశెట్టి ఉమ శ్రీను ప్రభాకర్ కరుణాకర్ తస్లీం ఖాజామైనుద్దీన్ ఆరోగ్యం గౌతమి రాజాలు ఇమానియల్ తదితరులు పాల్గొన్నారు.

# రంయ్యాల శ్రీధరా చార్యులకు ఊగాది పురస్కారం

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త**

వరంగల్ ఎల్ బి నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలి లో తెలుగు ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రముఖ వ్యాఖ్యాత మరియు గాయకులు రంయ్యాల శ్రీధరా చార్యులు జె బి కల్చరల్ ఆర్ట్స్ వారి ఊగాది పురస్కారం అందుకున్నారు.జె బి కల్చరల్ ఆర్ట్స్ జడల హరిత శివ ఆధ్వార్యాన పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధి గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి రంయ్యాలకు అవార్డు అందచేసారు.ఇంకా ఈ కార్య క్రమంలో ఈగ మల్లేశం,డాక్టర్ రుక్మిణి, సీతామహాలక్ష్మి,యాదగిరి ప్రసాద్,ప్రవీణ్,నిమ్మల శ్రీనీవాస్ , సుశీల,పులి గణేష్,వల్లాల రమేష్ ,స్వప్న,రంగనాధ్,సృజన్ ,శ్రీమన్నారయణ, ఆశోక్ తదితరులు ఈ కార్య క్రమంలో పాల్గోన్నారు.




# జెవివి నేత మోరంపూడి మృతి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 16:**




ఉమ్మడి ఖమ్మం జిల్లా జన విజ్ఞాన వేదిక మాజీ ప్రధాన కార్యదర్శి మోరంపూడి సత్యనారాయణ సోమవారం మృతి చెందారు.. ఆయన మృతికి జెవివి జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం తెలిపింది. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపింది. సత్యనారాయణ జన విజ్ఞాన వేదిక పర్యావరణం, వ్యవసాయ వ్యవసాయం సబ్ కమిటీ కన్వీనర్ గా నూతన వ్యవసాయ పద్ధతులను ప్రచారం చేయడంతో పాటు తన సొంత వ్యవసాయ క్షేత్రంలో నూతన వంగడాలు నూతన పద్ధతులను అమలు చేసేవారు. అలాగే బిటి పత్తి విత్తనాలను వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వేణుగోపాలరావు సహకారంతో తయారు చేయించి కేజీ కేవలం 100 రూపాయలకే మన జిల్లా రైతులకు అందజేశారు. 1990 నుండి నిర్వహించబడిన అక్షరాస్యత ఉద్యమంలో జోనల్ కోఆర్డినేటర్ గాను, రిసోర్స్ పర్సన్ గాను బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి వేలాది మందిని అక్షరాసులుగా చేయడంలో తన వంతు పాత్రను పోషించారు. తల్లాడ ,కల్లూరు ప్రాంతాల్లో ఐక్య ఉపాధ్యాయ ఉద్యమ ప్రారంభకులలో ఆయన ఒకరు. గణిత ఉపాధ్యాయుడుగా, ప్రధానోపాధ్యాయుడిగా, ఎంఈఓ గా తన బాధ్యతలను అత్యంత క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా నిర్వహించారు. ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక మార్పుకు రాజకీయ రంగంలో కూడా తన వంతు కృషి చేశారు. వారి లేని లోటు జన విజ్ఞాన వేదిక్కు భర్తీ చేయలేనిదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.మోహన్ , కే రామారావు పేర్కొన్నారు ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేసారు. వారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# జనాభా ప్రాతిపదికన బిసిలకు కేటాయింపులు

- డిప్యూటి సిఎం భట్టితో బిసి మంత్రుల భేటీ

**హైదరాబాద్,మార్చి16 నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛాంబర్లో కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలు సోమవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహేష్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీలకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులపై చర్చించారు. బీసీ ప్రైవేట్ బిల్పై కూడా చర్చ జరిగింది. తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సోమవారం సమావేశం అయింది. సమావేశం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతలకు దిశా నిర్దేశర చేశారు. అసెంబ్లీ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. ఏదో ఒక సాకు చెప్పి సభ్యులు గైర్హాజరు కావద్దని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో చిట్చాట్లు చేయవద్దన్నారు.

# మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయని మర్యాదపూర్వకంగా కలిసిన

- రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

డాక్టర్ వన్నాల వెంకటరమణకి రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం గౌరవనీయులు, పెద్దలు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.అనంతరం దత్తాత్రేయ వన్నాల వెంకట రమణ కి వరంగల్ జిల్లాలో పార్టీ ని ఎలా బలోపేతం చెయ్యాలో, రానున్న ఎన్నికలలో ఎలా అనుసరించాలో కొన్ని సూచనలు చేశారు.



# పెద్దమనుషుల ముసుగులో మోసం

- గీత కార్మికుల భూములు, సంఘం నిధులపై ఆరోపణలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని ఉర్సు, కరీమాబాద్ ప్రాంతాలకు చెందిన గీత కార్మికులు కొంతమంది వ్యక్తులపై తీవ్ర ఆరోపణలు చేశారు. పెద్దమనుషుల ముసుగులో ఒక ముఠాగా ఏర్పడి గీత కార్మికుల భూములు, సంఘానికి చెందిన డబ్బులు కాజేసి, వాటి లెక్కలు చెప్పకుండా తప్పించుకుంటూ తిరుగుతున్నారని కార్మికులు ఆరోపించారు. ఈ విషయంపై బాధితులు రాష్ట్ర మంత్రి కొండా సురేఖను కలిసి తమ సమస్యను వివరించారు. కార్మికుల వినతిని ఆలకించిన మంత్రి, విషయాన్ని స్థానిక పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిసింది. దీంతో గీత కార్మికులు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో సమూహంగా వెళ్లి ఫిర్యాదు చేశారు. బత్తిని హరి అతని ముఠా సభ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు కార్మికులు సంతకాలు చేసి ఫిర్యాదు సమర్పించినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించినట్లు తెలిసింది.



# బల్దియా ప్రధాన కార్యాలయం లో గ్రీవెన్స్ కార్యక్రమం

- వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ దరఖాస్తులు అందజేసిన నగర ప్రజలు.
- వివిధ విభాగాలకు చెందిన 76 ఫిర్యాదుల స్వీకరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బల్దియా ప్రధాన కార్యాలయం లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా 1. టౌన్ ప్లానింగ్..35 2.ఇంజనీరింగ్...17 3.రెవిన్యూ.......14 4. హెల్త్ శానిటేషన్.........05 5.నీటి సరఫరా..05 ..... మొత్తం = 76 ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ అకౌంట్స్ అధికారి శివ లింగం వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు డి ఈ సంతోష్ కుమార్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిని మాధవి లతని

- మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

డాక్టర్ వన్నాల వెంకట రమణ కి రాష్ట్ర అధికార ప్రతినిధి గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం మాధవి లత ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ.



# రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, టెక్రియల్ , కస్తూర్బ గాంధీ బాలికల స్కూల్ నందు రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రినసిపల్ లావణ్య అద్వర్యం లో జరగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ (ఏఎంవిఐ) ఏఎంవిఐ ఎస్.కె. మహమ్మద్ రఫీ, ఎండి. ఇర్షద అలీ విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. 18 సం॥ల లోపు వాహనాలు నడుపవద్దని, ట్రిపుల్ రైడింగ్ లాంటివి మానుకోవాలని హెచ్చరించారు. ఇంట్లో కుటుంబ సభ్యులతో చర్చించి రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచి రహదారి భద్రత లో భాగస్వాములు కావాలని కోరారు". ఏఎంవిఐ రఫీ మాట్లాడుతు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. మాదక ద్రవ్యాలు ఎక్కడైనా వాడినట్లు తెలిసిన వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావణ్య కూడా పిల్లలను అధికారులు చెప్పినటు వంటి సూచనలను పాటించి బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 142 దరఖాస్తుల రాక

## - అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, 142 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 56, డీఆర్డీఓకు 20, జిల్లా పంచాయతీ కార్యాలయం 14, గృహ నిర్మాణ శాఖకు 13, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 7, నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ కు మూడు చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ, జిల్లా విద్యాధికారి, ఉపాధి కల్పన అధికారి, జిల్లా వైద్యాధికారి, మైనింగ్ శాఖ అధికారి, ఎక్సైజ్ అధికారి, సెస్ ఎండీకి రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర ఆలయం, ఈఈ ఆర్ అండ్ బీ, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, సబ్ రిజిస్టర్ ఆఫ్ సిరిసిల్ల, ఎస్పీ కార్యాలయం కు ఒకటి చొప్పున వచ్చాయి. వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపించారు. ప్రజావాణిలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు ఆయా శాఖల తదితరులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్ అర్చకుల పై చేసిన అనుచిత వ్యాఖ్యల పై వేములవాడ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిరసన

## - డా. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన బ్రాహ్మణ సంఘం నాయకులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తుంగతుర్తి ఎమ్మెల్యే మండల సామెల్ ఇటీవల అర్చకుల పై చేసిన అనుచిత వ్యాఖ్యల పై వేములవాడ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిరసన ఎమ్మెల్యే వ్యాఖ్యలు ఖండిస్తూ పట్టణంలో ర్యాలీ, నిరసన డా. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన బ్రాహ్మణ సంఘం నాయకులుఎమ్మెల్యే ను భర్తరఫ్ చేయాలి వెంటనే బ్రహ్మణులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో వేములవాడ బ్రాహ్మణ సంఘాల నాయకులు మరియు బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన జోగు తరుణ్ తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు. నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 4 లక్షల 50 వేల రూపాయల విలువ గల గ్రాంట్ ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# వేములవాడలో శ్రీరామ నవమి వేడుకలకు శ్రీకారం భీమేశ్వర స్వామి మండపంలో పోస్టర్ ఆవిష్కరణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ మరియు ఆహ్వాన పత్రికను ఈరోజు శ్రీ భీమేశ్వర స్వామి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి భక్తుల సమక్షంలో విడుదల చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు మరియు భక్తులు పాల్గొన్నారు.





# అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జేపిఎన్ రోడ్ లోని లోని పొట్టి శ్రీరాములు గారి విగ్రహం వద్ద పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆర్యవైశ్య సోదరులు సోదరి మణులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మొగిలిపల్లి భూమేష్ గుప్తా మాట్లాడుతూ, తెలుగు ప్రజల హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించిన పొట్టి శ్రీరాములు గారి త్యాగం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కూర శ్రీనివాస్ గుప్తా కోశాధికారి విశ్వనాథుల రాజేందర్ గుప్తా పట్టణంలోని అనేక మంది సోదరులు పాల్గొని మహానుభావుడికి ఘన నివాళులు అర్పించారు.



# పోతంగల్ మండలం టక్లీ గ్రామంలో పశు వైద్య శిబిరం

**కోటగిరి / పోతంగల్, నీలగిరి వార్త ప్రతినిధి.**

పతంజలి మండలంలోని టాక్లి గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని సోమవారం స్థానిక సర్పంచ్ పద్మావతి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ఆవు,గేదె జాతి 3 నెలల పైన వయసు గల పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధినిరోధక టీకాల పంపిణీ చేయటం జరిగింది. పోతంగల్ మండలం టక్లీ గ్రామంలో ఆవు,గేదె జాతి 3 నెలల పైన వయసు గల పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధినిరోధక టీకాల పంపిణీ చేయటం జరిగింది. కార్యక్రమంలో పోతంగల్ మండల ఎంపీడీవో చందర్, పశువైద్యులు డాక్టర్సు సురేష్ కుమార్, సిబ్బంది సుధీర్ గౌడ్, అటెండర్లు భాస్కర్, సతీష్ గోపాల మిత్రులు తుకారాం,సాయిలు నాయకులు సాయి కిరణ్,పశు పెంపకందార్లు పాల్గొన్నారు.



# రూ. 21.50 లక్షలతో కొత్త వాహనాల కొనుగోలు: ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పట్టణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి: మున్సిపాలిటీలో కొత్త ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకర్ ప్రారంభం. మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా కొనుగోలు చేసిన రెండు ట్రాక్టర్లు మరియు వాటర్ ట్యాంకర్ ట్రాలీని సోమవారం మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు మున్సిపల్ కమిషనర్ మరియు పాలకవర్గ సమక్షంలో ప్రారంభించారు. సుమారు 21.50 లక్షల వ్యయంతో వీటిని కొనుగోలు చేసినట్లు చైర్మన్ ఈ సందర్భంగా తెలిపారు. పట్టణంలో మున్సిపాలిటీకి ఇప్పటివరకు 6 ట్రాక్టర్లు ఉండగా, చెత్త సేకరణకు మరిన్ని వాహనాలు అవసరమని గుర్తించి వీటిని సమకూర్చుకున్నామని పేర్కొన్నారు. వార్డు కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త పాలక వర్గం ఏర్పడిన తర్వాత పట్టణంలో ప్రధానమైన శానిటేషన్ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ వాహనాలు కొనుగోలు చేశామని వివరించారు. మరో కౌన్సిలర్ తుమ్ మధు మాట్లాడుతూ కొత్త పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ అందరి సహకారంతో పట్టణాన్ని మరిన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# వేములవాడ అర్బన్ బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి

## - కాంగ్రెస్ హామీల అమలు కోసం బీజేపీ నేతల వినతి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వేములవాడ అర్బన్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం వేములవాడ ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గతంలో పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి ముంపు గ్రామాల్లో నిద్రించి, మిడ్ మానేరు నిర్వాసితులకు ఐదు లక్షల నాలుగు వేల రూపాయల పరిహారంతో పాటు పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించడం సరికాదని, వెంటనే నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించకుంటే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు, యువమోర్చా నాయకులు జింక అనిల్, మండల ప్రధాన కార్యదర్శి గుండెకార్ల లక్ష్మణ్, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# రేపు రాష్ట్రవ్యాప్తంగా 'ఫార్మర్ కిట్స్'

## పంపిణీని ప్రారంభించనున్న మంత్రి తుమ్మల

## 61,125 మంది రైతులకు లబ్ధి

## జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా కార్యక్రమం

**హైదరాబాద్,మార్చి16 నీలగిరి వార్త**

రాష్ట్రంలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రోత్సాహకంగా ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన రైతులకు 'ఫార్మర్ కిట్స్' పంపిణీ చేసే కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర సచివాలయం నుండి లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 489 క్లస్టర్లలో ఈ పంపిణీ జరుగుతుంది. ప్రతి క్లస్టర్‌కు 125 మంది చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 61,125 మంది రైతులకు ఈ కిట్లను అందజేయడం జరుగుతుంది. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, గుర్తింపు కోసం ఈ కిట్‌లో క్లాత్ బ్యాగ్, క్షేత్ర దర్శిని డైరీ, గుర్తింపు కార్డు, ప్రత్యేక క్యాలెండర్, టోపీ, పెన్ను మరియు చిన్న ప్యాకెట్ డైరీ వంటి వస్తువులు ఉంటాయి. సచివాలయంలో మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, ఆయా జిల్లాల్లోని రైతు వేదికలలో స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా రైతులకు ఈ కిట్లను పంపిణీ చేస్తారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు







- జిల్లాలో ఒకే రోజు 77 మందికి కోర్టు శిక్షలు
- 07 మందికి ఒక రోజు జైలు శిక్ష, రూ.95,500 జరిమానా విధింపు
- మీ భద్రతే మా లక్ష్యం.. మద్యం మత్తులో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు
- రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయం జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహిస్తోంది. ఈ తనిఖీల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 77 మందిని కోర్టులో హాజరుపరచగా, వారికి కోర్టు జరిమానాలు మరియు జైలు శిక్షలు విధించింది. ఈ కేసుల్లో మొత్తం రూ. 95,500 జరిమానా విధించగా, 07 మందికి కోర్టు ఒక రోజు జైలు శిక్ష విధించడం జరిగింది. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టడం మరియు ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా పోలీస్ శాఖ ఈ చర్యలు చేపడుతోందని ఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం కేవలం చట్టవిరుద్ధమే కాకుండా తోటి ప్రయాణికుల ప్రాణాలను ప్రమాదంలో పెట్టడమేనని హెచ్చరించారు. క్షణికానందం కోసం మద్యం మత్తులో వాహనాలు నడిపి నిండు జీవితాలను రోడ్డు ప్రమాదాల పాలు చేయవద్దని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం అనే పొరపాటు వల్ల ఎన్నో కుటుంబాలు తమ పెద్ద దిక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఎస్పి అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని, బాధ్యతాయుతమైన ప్రయాణమే మీ కుటుంబ భవిష్యత్తుకు అసలైన భరోసా అని పేర్కొన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

# అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

## - జిఎం రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ సోమవారం కాస్మోటాలజీ శిక్షణ తరగతులను ప్రారంభించారు. స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ కేంద్రంగా సింగరేణి సి.ఎస్.ఆర్ సౌజన్యంతో రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 31 మందికి శిక్షణను అందిస్తున్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ నేడు కాస్మోటాలజి కోర్సును ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు స్థానికంగా ఉండే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సామాజిక బాధ్యతగా ఓ మహా యజ్ఞంల ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. స్థానిక నిరుద్యోగ యువత ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు సలేంద్ర సత్యనారాయణ, అధికారులు, ఉద్యోగులు ఆసిఫ్, టి.శ్రీధర్, సత్యనారాయణ, అశోక్ కుమార్, కాస్మోటాలజీ ట్రైనర్ ప్రీతి పాల్గొన్నారు.



# జిఎం ఎన్.రాధాకృష్ణ అధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఎల్లందు క్లబ్ వేదికగా సోమవారం ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షను విరమించారు. ఈ సందర్భంగా జి.ఎం ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి మరియు సోదరభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరు కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం మత సామరస్యానికి నిదర్శనమని కొనియాడారు. ముస్లిం ప్రజానికానికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, లోక కల్యాణం కోసం దువా చేశారని అన్నారు. విందులో, గుర్తింపు సంఘం నాయకులు అక్బర్ అలీ, సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, అధికారులు, ఉద్యోగులు రమేష్, అబ్దుల్ ఖాదీర్, భూ శంకరయ్య, కిరణ్, ఎం.డి ఆసిఫ్, ముస్లిం మతస్తులు పాల్గొన్నారు.




# పెండింగ్ ఫీజులను విడుదల చేయాలని కోరుతూ టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

- ఫీజు బకాయిలు రాకపోతే చాక్ డౌన్ చేస్తాం
- టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ లెక్చరర్ల ఫోరం టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలు పెండింగ్లో ఉండడం వలన వివిధ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు వేతనాలు సరిగా పొందక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కోవడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేసి అధ్యాపకులకు, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తుందని, ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న గతంలో చెప్పినట్లుగా పెండింగ్ బకాయిలను విడుదల చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు,ఫీజు బకాయిలను విడుదల చేయకపోతే రాబోయే రోజుల్లో అధ్యాపకులు అందరం కలిసి చాక్ డౌన్ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్,బాల్ రెడ్డి,ప్రభాకర్,మురళి,నరేష్ కుమార్, మోహన్,భాస్కర్, మహిపాల్, సయ్యద్, శ్రీనివాస్, అఖిల్,సతీష్ కుమార్,రాజేష్ అంజయ్య, నర్సింలు,దేవరాజ్ అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.



# భీమేశ్వర స్వామి ఆలయంలో లడ్డు ప్రసాద కేంద్రం తనిఖీ చేసిన ఈఓ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో లడ్డు ప్రసాద తయారీ కేంద్రాన్ని ఆలయ ఈఓ రమాదేవి సోమవారం తనిఖీ చేశారు.లడ్డు ప్రసాదం తయారీ విధానం, బరువు, నాణ్యత ప్రమాణాలను ఆమె పరిశీలించారు. భక్తులకు అందించే ప్రసాదం శుభ్రతతో, నాణ్యతతో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే వంటశాలలో పనిచేస్తున్న సిబ్బంది హెడ్ క్యాప్స్, శుభ్రత నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే ఫైర్ ఎక్స్టింగ్విషర్లు సరిగా ఉన్నాయా లేదా అన్న విషయాన్ని కూడా పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ తనిఖీల సమయంలో ఆలయ సిబ్బంది ఉద్యోగులు ఈఓ రమాదేవి వెంట పాల్గొన్నారు.









# సంకేపల్లికి చెందిన బండారి వెంకటయ్య జ్ఞాపకార్థంశీ బస్టాండ్ ఆవరణలో 4 సిమెంటు బెంచీలను ఏర్పాటు









- సేవా గుణాన్ని చాటుకున్న బండారి కుటుంబ సభ్యులు
- డాక్టర్ బండారి శ్రీనివాస్ కు అభినందనలు తెలిపిన గ్రామస్తులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం లోని సంకేపల్లి గ్రామంలో తమ పూర్వీకుల జ్ఞాపకాలను పదిలపరుచుకుంటూ, సమాజానికి ఉపయోగపడేలా బండారి కుటుంబ సభ్యులు వినూత్న రీతిలో తమ ప్రేమాభిమానాలను చాటుకున్నారు. వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి గ్రామానికి చెందిన బండారి వెంకటయ్య జ్ఞాపకార్థం, అలాగే వారి కుమారులైన దివంగత బండారి గౌరయ్య , దివంగత బండారి అంజయ్య ల స్మారకార్థం సంకేపల్లి 6వ వార్డులో, స్థానిక బస్టాండ్ ఆవరణలో మొత్తం 4 సిమెంటు బెంచీలను ఏర్పాటు చేశారు. వెంకటయ్య కుమారుడు బండారి శ్రీనివాస్, వెంకటయ్య కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రయాణికులు, పాదచారులు, స్థానికులు విశ్రాంతి తీసుకోవడానికి వీలుగా వీటిని ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులందరూ ఏకతాటిపైకి వచ్చి, తమ పెద్దల పేర్లు చిరస్థాయిగా నిలిచిపోయేలా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఇతర కుటుంబాలకు ఆదర్శమని పలువురు బండారి శ్రీనివాస్ ను కొనియాడారు.

# సిఎం రేవంత్ అసమర్థత

## - నీటి వాటాలను కోల్పోతున్నాం: హరీష్ రావు

**హైదరాబాద్,మార్చి16 నీలగిరి వార్త**

తెలంగాణకు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని ప్రతిసారి ఎత్తిచూపుతున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గోదావరి, కృష్ణా జలాల హక్కుల్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని చెప్పారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం తెదేపా చేతిలో కీలుబొమ్మగా మారిందని ఆక్షేపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీడబ్ల్యూసీ మీటింగ్‌కు వెళ్లటం లేదంటూనే.. ఏపీ డిమాండ్లకు సంతకం చేసి వస్తున్నారని విమర్శించారు.ఇటీవల జరిగిన సీడబ్ల్యూసీ మీటింగ్ అజెండా మొదటి అంశం... పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు. అజెండాలో నల్లమల సాగర్ లేకపోతేనే మీటింగ్‌కు వస్తామని చెప్పి, తర్వాత వెళ్లిపోయి తెలంగాణను మోసం చేశారు. రాష్ట్రాల మధ్య గోదావరి జలాల పంపిణీయే జరగలేదని సీడబ్ల్యూసీ సమావేశంలో జీఆర్ఎంబీ చెప్పింది. జలాల పంపిణీ జరగలేదని జీఆర్ఎంబీ ఎలా చెబుతుంది? గోదావరిలో నీటి కేటాయింపులు జరగకపోతే.. ప్రాజెక్టులకు అనుమతి ఎలా ఇస్తున్నారని అన్నారు. గోదావరి బేసిన్‌లో వివిధ రాష్ట్రాలు చేపట్టిన 76 ప్రాజెక్టులకు అనుమతి ఎలా ఇచ్చారు? సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతోందని హరీశ్‌రావు విమర్శించారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు 125వ జయంతి





కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు భాష రాష్ట్ర సాధన కోసం ఆత్మ త్యాగం చేసిన మహోన్నత మహానీయుడు పొట్టి శ్రీరాములని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి వేడుకలు సోమవారం కొవ్వూరు పట్టణంలో విజయ విహార్ సెంటర్ నందు ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. శ్రీరాముల విగ్రహానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి ఆర్యవైశ్య సంఘ నాయకులు కూటమి నాయకులతో కలిసి పూలదండ వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేశారని ఆయన త్యాగాలుభవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 120 వ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారని అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాముల కౌంస్య విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ కూటమి నాయకుల చేతులమీదుగా ఆవిష్కరిస్తు న్నారని. తెలుగు జాతి ఉనికిని, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి 'ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష.. మన భాషాభిమానానికి, ప్రాణత్యాగానికి, అలుపెరగని ప్రజాస్వామిక పోరాటానికి నిలువెత్తు నిదర్శనమని. నాటి ఆ చారిత్రక త్యాగాన్ని, తెలుగువారి ఐక్యతను స్మరించుకోవడానికి ఆయన చేసిన 58 రోజుల నిరాహార దీక్ష వ్యక్తిగత గుర్తింపు కోసం కాదు, అధికార కోసం కాదు. అది తెలుగు ప్రజల భాష, గుర్తింపు, ఆత్మగౌరవం కోసం చేసిన అత్యున్నత త్యాగం. ఆయన మరణం దేశ మనసాక్షిని మేల్కొలిపింది. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగమే. ఆయన త్యాగం వల్లే తెలుగు ప్రజలు గౌరవంగా, గర్వంగా జీవిస్తున్నారు. అని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ భవన రత్నకుమారి మాట్లాడుతూ తెలుగుజాతి గౌరవం కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన మహానీయుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ , మద్దిపట్ల శివరామ కృష్ణ ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ల హరిబాబు ఎంపీపీ నారాయుడు కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ ఎండిఓ రమణ దాయన రామకృష్ణ టిడిపి కొవ్వూరుమండల అధ్యక్షులు బేతిన నారాయణ కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు వేమగిరి వెంకట్రావ్ మరపట్ల కళాధర్ చక్రవర్తి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళం శ్రీనివాస్ , ఎంబీఎస్ ప్రసాద్ , కుప్పాల ప్రసాద్ , పెనుమాక జయరాజు , , బి సత్యనారాయణ బర్ల శ్రీను వరిగెటి కాంతరాజు , కొక్కిరిపాటి వెంకటేశ బొబ్బిలి పెద్రాజు కొల్లేపర్ శ్రీనివాస్ కాకి అనిల్ సూర్య బొంత శ్యామ్ రవి ప్రకాష్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామం లో కూటమి ప్రభుత్వం తరుపున రైతన్న మీకోసం ప్రభుత్వం ద్వారా 3వ విడత రైతు భరోసా అమౌంట్ పూర్తిగా ఎకౌంట్ లో పడిందా లేదా అని సోమవారం గ్రామంలోఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్న కూటమి నాయకులు కూటమి ప్రభుత్వం పాలనలో రైతులకు మరియు పంగిడీ,దేచర్ల గ్రామాల్లో రు.4 కోట్ల నిధులతో పలుఅబివృద్ధి పనులు చేశాం అని రైతులకు వారి కుటుంబ సభ్యులకు చెప్పటం జరిగింది. ఆంధ్రప్రదేశ్ కోసం ఆమరణ నిరహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసి అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా హైస్కూల్ లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలు వేసే నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు రామారావు పలువురు ఆయన చేసిన త్యాగాలు కొనియాడారు. 10వ తరగతి విద్యార్థులను కలిసి పరీక్షలు బాగా రాయాలి అని చెప్పి గ్రామానికి మంచిపేరు తీసుకుని రావాలని చెప్పారు, మెడికల్ క్యాంపు నిర్వహణ పరిశీలించటం జరిగింది. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు ఏఎంసి డైరెక్టర్లు కొప్పాక విజయ్ కుమార్,జోన్న బాలకృష్ణ, పెరుగు శివ,వీరమళ్ళ సూర్యం, నాగేంద్ర, రాంబాబు రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ప్రారంభం అయిన పది పరీక్షలు

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం నాడు ప్రారంభమయ్యాయి విద్యార్థులుగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచించడంతో గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. మొదటి రోజు పదవతరగతి తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. కొవ్వూరు మండల పరిధిలో 4 కేంద్రాలు, పట్టణంలో 7 కేంద్రాల్లో 1299 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 23 మంది విద్యార్థులు గైర్హాజరై 1276 మంద8 పరీక్షలకు హాజరైనట్టు కొవ్వూరు ఎంఈవో వి. సంషేన్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద కొవ్వూరు పోలీసులు 144 సెక్షన్ అమలు చేసి ఎవరు గుంపులు గా ఉండకుండా కొవ్వూరు పట్టణ సీఐ పి విశ్వం ఆధ్వర్యంలో సిబ్బంది చర్యలు తీసుకున్నారు.




# పేకాట రాయుళ్లు అరెస్ట్

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

చాగల్లు మండలం చిక్కాల గ్రామశివారులోను పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పేకాట శిబిరంపై పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడులలో 3 గురు వ్యక్తులను అదుపులో తీసుకుని వారి వద్ద నుండి 10 బైకులు 2 సెల్ ఫోన్లు రు 26270- నగదు సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు.



# నియోజవర్గ పరిశీలకుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా నేతలు

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి


కొవ్వూరు వైఎస్ఆర్సిపి పార్టీ నియోజకవర్గ పరిశీలకుల సమావేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులకు పార్టీ కేంద్ర కార్యాలయం, తాడేపల్లి లో జరిగిన ముఖ్య సమావేశానికి పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి ని కలిసి నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ,అసెంబ్లీ పరిశీలీకులు తోట రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా అసెంబ్లీ పరిశీలకులు గిరిజాల బాబు, గొందేసి శ్రీనివాస్ రెడ్డి, నక్క రాజబాబు, దూలం నాగేశ్వరావు, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మద్దాల అను పాల్గొన్నారు.



# రహదారుల ఇరువైపులా ఇసుక తొలగించాలి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు ప్రధాన రహదారులకు ఇరువైపుల పడి ఉన్న ఇసుకను తొలగించి ద్విచక్ర వాహనదారులకు ప్రయాణికులకు రక్షణ కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం తూర్పుగోదావరి జిల్లా కమిటీ సభ్యులు ఎం. సుందర్ బాబు మంగళవారం కొవ్వూరు రెవిన్యూ డివిజన్ ఏవో అచ్యుతకుమారి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎం సుందర్ బాబు మాట్లాడుతూ కొవ్వూరు గోదావరి నుండి ఇసుక తరలిస్తున్న సందర్భంలో అధిక లోడు కలిగిన వాహనాల నుండి రోడ్డుపై ఇసుక జారి పడుతుందని తక్షణం రోడ్డుకి ఇరువైపులా పడి ఉన్న ఇసుకను తొలగించాలని అధిక లోడు నియంత్రణ చేసి ఇసుక రోడ్డు మీద పడకుండా బరకాలతో కప్పి సరఫరా చేయాలని ఇసుక తరలిస్తున్న వాహనాలు అతివేగాన్ని నియంత్రించాలని కోరారు అలాగే ప్రధాన రహదారులు వెంబడి రెండు అడుగుల నుంచి నాలుగు అడుగుల వరకు ఇసుక మట్టితో పేరుకుపోయిన రోడ్డు మార్గాన్ని పునరుద్ధరించాలని ప్రయాణికులు వాహనదారుల ద్విచక్ర వాహనాలు పడిపోకుండా తక్షణం చర్యలు చేపట్టాలని కోరారు.



# విశాఖ వైకాపా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పిళ్లా సూరిబాబు

విశాఖ/మధురవాడ నీలగిరి వార్తా ప్రతినిధి



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా కమిటీలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా పిళ్ళా సూరిబాబును ఆ పార్టీ కేంద్ర కమిటీ నియమించింది . ఈ సందర్భంగా పిళ్ళా సూరిబాబు ఆదివారం ప్రకటన విడుదల చేసారు. తన పై నమ్మకంతో జిల్లా కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా అప్పగించినందుకు కేంద్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన కేంద్ర పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసారు. అలాగే ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ కురసాల కన్నబాబుకు,భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)కు , విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు, 7వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, యస్. ఇ. సి. సభ్యులు పోతిన హనుమంతరావు, 6వ వార్డు అధ్యక్షులు పోతిన ప్రసాద్ గారికి, 8వ వార్డు అధ్యక్షులు గుడ్ల పోలిరెడ్డి, సింహాచలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడుకు మరియు పార్టీ నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను అనుసరించి , కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు నా వంతు కృషి చేస్తానన్నారు. రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని ఇందుమూలంగా తెలియజేస్తున్నానని తెలిపారు.

# మధురవాడ జోన్ లో 18 కోట్లతో అభివృద్ధి పనులు

విశాఖ/మధురవాడ నీలగిరి వార్తా ప్రతినిధి

గ్రేటర్ విశాఖ మధురవాడ జోన్ 7 వార్డుల్లో రూ. 12 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. అలాగే 8 వ వార్డులో రూ. 6 కోట్లతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ భవనం, స్మశానం అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడాది కాలంలో మధురవాడ జోన్ లో రూ. 50 కోట్ల పనులు చేపట్టామన్నారు. 5, 7, 8 వార్డుల్లో రెండు రోజుల్లో రూ. 38 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఇటీవల జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో మధురవాడ జోన్ లో మరో రూ.10 కోట్ల పనులకు ఆమోదం లభించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కార్పొరేటర్లు లొడగల అప్పారావు, పిల్లా మంగమ్మ, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, మొల్లి లక్ష్మణరావు, చెట్టుపల్లి సన్యాసిరావు, పిల్లా వెంకట్రావు, కె. అచ్యుతరావు, గరే గుర్నాథ్, మన్యాల సోంబాబు, కంటుభుక్త రామానాయుడు, శాఖారి శ్రీనివాస్, నాగోతి సత్యనారాయణ, వాండ్రాసి అప్పలరాజు, మామిడి దుర్గారావు, లొడగల జానకిరామ్, పోతిన ప్రసాద్, నాగోతి సూర్య ప్రకాష్, ఈగల రవికుమార్, పోలిశెట్టి నాగేశ్వరరావు చెట్టుపల్లి గోపీ, అక్కరబోయిన రాంబాబు, మహిళా నాయకురాలు నాగోతి నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# హార్మూజ్ జలసంధి వద్దకు యుద్ధనౌకలు

- ట్రంప్ అభ్యర్థనను తిరస్కరించిన ఆస్ట్రేలియా
- సంయమనం పాటించాలన్న జపాన్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16 నీలగిరి వార్తా ప్రతినిధి

హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన అభ్యర్థనను మిత్ర దేశాలు తిరస్కరించాయి. ప్రస్తుతానికి తమకు ఆ ఆలోచన లేదని తేల్చి చెప్పాయి. ట్రంప్ అభ్యర్థనను ఆస్ట్రేలియా తోసి పుచ్చింది. తాము యుద్ధ నౌకలను పంపబోమని స్పష్టం చేసింది. 'ఆ జలసంధి ఎంత కీలకమో మాకు తెలుసు. కానీ అక్కడకు మేము యుద్ధ నౌకలను పంపబోము. అసలు యుద్ధ నౌకల కోసం మమ్మల్ని ఎవరూ సంప్రదించలేదు. మేము ఈ విషయంలో జోక్యం చేసుకోలేదు' అని ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ చెప్పారు. ట్రంప్ అభ్యర్థనపై జపాన్ ఆచితూచి స్పందించింది. ఈ విషయంలో సంయమనం అవసరమని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో తాము మేరిటైమ్ చర్యల గురించి ఆలోచించట్లేదని పేర్కొంది.